మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 03.07.2026 | సంపుటి : 01 | సంచిక : 178 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 03.07.2026 | Volume : 01 | Issue : 178 | Pages : 12 | Cost : 2/- |


## ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే

# ఉమ్మడి లక్ష్యం

### - భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం

● జపాన్ ప్రధాని సనాయె తకాయిచి ● ఢిల్లీలో మోడీతో ద్వైపాక్షిక సమావేశం ● ఇరుదేశాల మధ్య పలు కీలక అవగాహనా ఒప్పందాలు



**న్యూఢిల్లీ ,జూలై 02 :** భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడ్డాయి. భారత ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచి గురువారం ఢిల్లీలో ప్రధాని మోడీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహనా ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జపాన్ ప్రధాని సనాయె తకాయిచి మాట్లాడుతూ స్వేచ్ఛా యుత, సుసంపన్నమైన,

మిగతా2లో...

## మూసీ సుందరీకరణ ప్రాజెక్టు

# మొదటి దశకు ఆమోదం

### - రూ.7,345కోట్లతో మొదటి దశ పనులకు గ్రీన్ సిగ్నల్

● వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేస్తూనే కోర్టులో సవాల్ ● ఇక స్కూళ్లు, కాలేజీల్లో టీచర్లకు కూడా మధ్యాహ్న భోజనం ● సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మొత్తం 6,278 పోస్టుల మంజూరు ● గిడ్డంగులు, నవోదయ విద్యాలయాలకు పలుచోట్ల భూ కేటాయింపులు ● తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్,జూలై 02 :** తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7,345కోట్లతో మొదటి దశ పనులు చేపట్టనున్నారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం తీసుకుంది.కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి , సీతక్కలు వివరించారు. ఉపాధి హామీ మిగతా2లో...



## భట్టితో సిఎస్ మర్యాదపూర్వక భేటీ

**హైదరాబాద్,జూలై 02 :** రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం మధ్యాహ్నం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ సీఎంను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు క్షేమ సమాచారాలు చర్చించారు. సిఎస్‌గా నియమితులయినందుకు జాజును భట్టి అభినందించారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు

# త్వరలో టెండర్లు

● తుది దశలో స్థలాల సేకరణ ● దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ● 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల నిర్మాణం ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,జూలై 02 :** క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం నాడు మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్దిదారులకు మిగతా2లో...



## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

### - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,జూలై 02 :** అసత్యాలతో ప్రజలను మభ్యే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని..

మిగతా2లో...

## గురుకులాల టెండర్ల అవినీతిపై

# చర్చకు సిద్ధం

● ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే చర్చిస్తాం

● కెసిఆర్ లాగా కడప కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వలేదు

● బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొన్నం విమర్శలు



**హైదరాబాద్,జూలై 02:** గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ సవాల్‌తో మంత్రులు గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని.. కానీ రాజ్యాంగంలో ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. మిగతా2లో...

## కాంగ్రెస్ వర్సెస్

# బీఆర్ఎస్

● అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు ● మాటల : గన్‌పార్క్ వద్దకు వచ్చిన మంత్రులు జూపల్లి, యుద్ధంతో : పొన్నం, అడ్లూరి, అజహరుద్దీన్ ● వేడెక్కిన తెలంగాణ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత గన్‌పార్క్‌కు వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతల యత్నం ● రాజకీయం : హరీశ్‌రావు సహా పలువురి నాయకుల అరెస్టు



2లో

## కవిత ఉప్పల్ భూపోరాటానికి పిలుపు

### - ఎక్కడిక్కడే టిఆర్ఎస్ కార్యకర్తల అరెస్ట్



2లో

## సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

● సీతక్క నాయకత్వంలో పలు అంశాలపై చర్చ

● ఏజెన్సీలో అదనగంగా 2వేల ఇందిరమ్మ ఇళ్లకు వినతి



2లో

# మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా తొలగించారని మండిపడ్డారు. దీని స్థానంలో విబిజిరామ్ పథకం తేవడం దుర్మార్గమని అన్నారు. విధిలేని పరిస్థితిలో దీనిని ఆమోదిస్తూనే, దీనిపై న్యాయపోరాటం చేయాలని కేబినేట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అమల్లోకి తెచ్చిన 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై రాష్ట్ర మంత్రివర్గం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది ఫెడరల్ , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసులపై చర్చించారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి మార్పులు చేయవద్దని గత జనవరిలోనే అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, మరోసారి కేంద్రానికి నిరసన తెలపాలని నిర్ణయించారు. అయితే, ఇతర రాష్ట్రాలన్నీ దీనికి ఆమోదం తెలపడం, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఈ చట్టాన్ని జులై 1 నుంచి రాష్ట్రంలో అమలు చేసేందుకు నోటిఫికేషన్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కానీ, ఈ నిబంధనలపై సుప్రంకోర్టులో న్యాయపోరాటం చేయాలని, పార్లమెంట్‌లోనూ కేంద్రాన్ని నిలదీయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, పాలు , మధ్యాహ్న భోజనాన్ని ఇకపై వారితో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కూడా అందించాలని కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించే సంకల్పంతో పాటు, భోజన వితరణలో జవాబు దారీతనం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు లక్షన్నర మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, పాఠశాల సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది. కొత్తగా అందుబాటులోకి వస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ ఎత్తున నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్ నగర్, ఎల్.బి.నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా మొత్తం 6,278 డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ పోస్టులు, 4,235 ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, ఇక్కడ అందించే వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు కూడా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్-ఎ పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి ఈసా, ఉస్మాన్ సాగర్ నుంచి మూసా ప్రవాహాలు ప్రారంభమయ్యే చోటు నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి పనుల కోసం రూ. 7,345.12 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పనులు , నిర్వహణ కోసం నూతనంగా 147 పోస్టుల సృష్టికి, అలాగే ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు అంగీకారం తెలిపారు. నిత్యావసర వస్తువుల గోదాముల నిర్మాణానికి గాను తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేటు ప్రకారం భూములను కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంట గ్రామంలో 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్ గ్రామంలో 10 ఎకరాల భూమిని కేటాయించను న్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందు కు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలకు స్థలాలను కేటాయి స్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యా ర్థులతో పాటు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నుంచి, సిబ్బంది నుంచి ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం దీనిపై సానుకూలంగా స్పందించింది. ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు, ఒత్తిడి లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని క్యాబినెట్ అభిప్రాయ పడింది. తాజాగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో ఈ ప్రతిపాదనకు అధికారికంగా ఆమోద ముద్ర వేశారు. విద్యార్థులతో పాటు ఒకే పంక్తిలో ఉపాధ్యాయులు కూడా భోజనం చేయడం వల్ల పాఠశాలల్లో సమానత్వం పెంపొందడమే కాకుండా, భోజనం నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడానికి వీలవుతుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయంపై ఉపాధ్యాయ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రతి పేద కుటుంబానికి ఇల్లు' అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

**హైదరాబాద్,జూలై 02:** రాష్ట్రంలో రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో హైదరాబాద్ నగరం అట్టుడికింది. నాయకుల మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో గురువారం హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రాష్ట్ర అప్పు, గురుకుల విద్యాసంస్థల టెండర్లలో అవినీతి అంశాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటలు తీవ్ర దుమారం రేపాయి. రైతాంగానికి ప్రభుత్వం చేసిన సంక్ష?మంపై చర్చకు సిద్ధమా? అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.ఆ సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. తాను చర్చకు సిద్ధమనీ, స్థలం, తేదీ చెప్పాలని ప్రతి సవాల్ విసిరారు. రాష్ట్ర అప్పు రూ.3.50 లక్ష?ల కోట్లని ప్రకటించారు. దీనిపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర అప్పులపై గణాంకాలతో సహా చెప్పేందుకు బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌కు గురువారం ఉదయం 11 గంటలకు వస్తానని అన్నారు. ఇంకోవైపు గురుకుల విద్యాసంస్థల టెండర్లలో రూ.రెండు వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ మాజీమంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు.దీన్ని సవాల్ చేస్తూ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజహరుద్దీన్ గురువారం ఉదయం 10 గంటలకే గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఇదే సమయంలో తెలంగాణ భవన్‌కు కేటీఆర్, హరీశ్‌రావు వచ్చారు. అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. పూర్తి వివరాలతో ఇక్కడికి వచ్చామని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కాకుండా మాజీమంత్రి హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు రావాలని సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు వచ్చేందుకు యత్నించారు. కారులో కూర్చొగానే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మంత్రులేమో రమ్మంటారు, పోలీసులేమో గన్‌పార్క్ వద్దకు



వెళ్లకుండా అడ్డుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. అదే సమయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్‌లకు ఆయన ఫోన్ చేశారు. వారు లిఫ్ట్ చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కారులో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో దిగి నడుకుంటూ వెళ్లేందుకు యత్నించారు.దీంతో పోలీసులు హరీశ్‌రావు, ఇతర నాయకులను అడ్డుకుని అరెస్టు చేశారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావును మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, పి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఇంకోవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్ వద్ద కేటీఆర్ వేచి చూశారు. అయితే జూపల్లి కృష్ణారావు గన్‌పార్క్ వద్దకు వెళ్లారు. గన్‌పార్క్ వద్దకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్ అక్కడికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. నా మాటలకు కట్టుబడి ఉన్నా : జూపల్లికేసీఆర్ హయాంలో రాష్ట్ర అప్పులపై తన మాటలకు కట్టుబడి ఉన్నానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.7.30 లక్ష?ల కోట్లని వివరించారు. ఈ అప్పునకు సంబంధించిన గణాంకాలు తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. గురుకుల టెండర్లలో అవినీతి జరగలేదు : అడ్లూరి, పొన్నంగురుకుల విద్యాసంస్థల టెండర్లలో అవినీతి జరగలేదని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ అన్నారు.అవినీతి జరిగినట్టు నిరూపిస్తే దేనికైనా రెడీ, అవసరమైతే మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని చెప్పారు. నిబంధనల ప్రకారమే టెండర్ల ప్రక్రియను అధికారులు నిర్వహించారని వివరించారు. దీన్ని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారిక కార్యక్రమాల్లో ఉండగా ఫోన్ కాల్‌కు స్పందించలేదనీ, పిరికివాళ్లమని అనడం హాస్యాస్పదమని చెప్పారు. సీఎంకు దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలు పెట్టాలి : కేటీఆర్ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తొడగొట్టి తోకముడిచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్‌లో కుర్చీ వేసి మూడు గంటలు వేచి చూసినా రాకుండా పారిపోయారని విమర్శించారు. తాము గన్‌పార్క్ వెళ్లకుండా పోలీసులతో అడ్డుకుని డ్రామాలు ఆడారని అన్నారు. తమతో చర్చించే దమ్ము వారికి లేదన్నారు. హరీశ్‌రావు, ఇతర నేతల్ని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమస్యలపై చర్చించే దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను పెట్టాలని డిమాండ్ చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు సహించబోరని అన్నారు.జూపల్లి రాజీనామా చేయాలి : హరీశ్‌రావుఈ ప్రభుత్వం సవాళ్లు చేసి చివరకు తోకముడిచిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు.మంత్రులు గోల్ కొడతామనుకుని సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.ఎనిమిది లక్షల కోట్ల అప్పు అయ్యిందని ఆరోపిస్తూ తెలంగాణ భవన్‌కు వస్తానని సవాల్ విసిరారని అన్నారు. కేటీఆర్, తాను తెలంగాణ భవన్‌లో ఉంటే చర్చకు రాలేదన్నారు. పాలమూరు పౌరుషం ఉంటే జూపల్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిన్న రూ.ఎనిమిది లక్షల కోట్లనీ, ఇప్పుడు రూ.ఏడు లక్షల కోట్ల అప్పు అంటున్నారని విమర్శించారు. గురుకుల టెండర్లలో అవకతవకలు జరిగాయన్నారు. అవినీతి చేసినందుకే పోలీసులను అడ్డుపెట్టుకుని మంత్రులు తప్పించుకున్నారని అన్నారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ వద్ద మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడూతూ రాష్ట్రంలో సర్కారు నడవడం లేదనీ, సర్కర్ నడుపుతున్నారని విమర్శించారు.

## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు. 'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా?. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా..? రూ.5వేల కోట్లా..?. బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే.. ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం.

మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆర్ఎస్పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## కవిత ఉప్పల్ భూపోరాటానికి పిలుపు

**హైదరాబాద్,జూలై 02 :** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులను, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ఎక్కడిక్కడే అరెస్టు చేసారు. టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటానికి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పోరాటం కొనసాగనుంది. ఈ మేరకు ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు.

అయితే, భూపోరాటానికి వెళ్తారనే సమాచారంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. దీంతో ముందస్తు అరెస్టులను ఆ పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. మరోవైపు, ఈరోజు ఉదయం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటం జరిగే ప్రాంతానికి కల్వకుంట్ల కవిత చేరుకోనున్నారు. దీంతో ఆ ప్రాంతంలో మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

**హైదరాబాద్,జూలై 02:** సచివాలయం లో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆదివాసి ,గిరిజన శాసన సభ్యులు కలిశారున. పలు అంశాలపైన సీఎం కి వినతి పత్రాలు అందించారు. ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనం గా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకం అమలు చేయాలని అన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేయాలన్నారు. అలాగే ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అశ్వరావుపేట ఎంఎల్ ఏ జారే ఆదినారాయణ,పినపాక ఎంఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,ఇల్లందు ఎంఎల్ ఏ కోరం కనకయ్య,భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్ రావు,ఖానాపూర్ ఎంఎల్ ఏ వెడ్మ బొజ్జు ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్,అజారుద్దీన్ కూడా ఉన్నారు.

## గంజాయి స్మగ్లర్ల కొత్త ఎత్తులు

● స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లలో గంజాయి ● హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్‌లో గుర్తింపు ● వివరాలు వెల్లడించిన నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,జూలై 02 :** దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్సిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. దీంతో ఇక పోస్టల్ పార్సిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని కేంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ నగర్, గుడిమల్కపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్సిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని.. హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్సిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్సిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తాన్నారు. అనుమానాస్పద పార్సిళు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.గురువారం మీడియాతో మాట్లా డుతూ.. అధికారులు, గుడిమల్కపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. స్పీడ్ పోస్ట్, కొరియర్ సేవల ద్వారా 21 రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు సహా పలు నగరాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు.

## ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణం భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్, జపాన్ కూడా ఉన్నాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే దేశాలుగా రెండు దేశాలు కలిసి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు.

ఈ కార్యక్రమాల ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక పురోగతి మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాని మోడీ తనను 'అందమైన చెల్లెలు'గా సంబోధించడం సంతోషంగా అనిపించిందని తకాయిచి చెప్పారు. భారత్‌తో జపాన్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని అన్నారు. ఇటీవల తాము నవీకరించిన "ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్" ( ఎఫ్ ఓఐపీ) విధానానికి అనుగుణంగా భారత్‌తో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు.

## బండ్లగూడ కాలనీ బాధితులకు తగిన న్యాయం చేస్తా అని హామీ ఇచ్చిన మెదక్ పార్లమెంట్

● ఎం పి రఘునందన్ రావు





**మన సమగ్ర ప్రజావాణి జులై 01సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జేపీ కాలనీ డివిజన్ బండ్లగూడ కాలనీలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మరియు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జి ఎస్ రాజశేఖర్ రెడ్డి.కలిసి రైల్వే ట్రాక్‌కు ఆనుకుని వున్నా ఇండ్లను రైల్వే సిబ్బంది మార్కింగ్ వేయడం జరిగింది. దానికి సంబంధిచి ఈరోజు రఘునందన్ రావు బండ్లగూడలో పర్యటించి వారికి తగిన న్యాయం చేసేలా చూస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పటాన్చెరు బీజేపీ నాయకులు కార్యకర్తలు మరియు బాధితులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ చైతన్య హైస్కూల్‌లో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





**ఆర్మూర్ టౌన్, జూలై 2 (మన సమగ్ర ప్రజావాణి):** "మన కాలనీ -- మన భద్రత మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్సై రజినీకాంత్ ఆధ్వర్యంలో ఆర్మూర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల నివారణ, సీసీ కెమెరాల ప్రాధాన్యత, షీ టీమ్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రజినీకాంత్ సూచించారు. సమాజంలో నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు పక్కనే చెరువు భారీ వాహనాలకు పెరుగుతున్న ప్రమాదం.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** రామగిరి మండలం చందనాపూర్ బస్టాండ్ దగ్గర హైవే రోడ్డుకు చెరువు ఆనుకొని ఉండడంతో భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ముఖ్యంగా వర్షాకాలంలో చెరువులో నీటిమట్టం పెరగడంతో లారీలు బస్సులు మరియు ఇతర వాహనాలు ప్రయాణించే సమయంలో ప్రమాదాలు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చెరువుకు రక్షణ గో డ రివైనింగ్ వాల్ లేదా భద్రత బార్కెట్లు లేకపోవడంతో వాహనములు అదుపుతప్పి నేరుగా చెరువులో పడే ప్రమాదం ఉంది రాత్రి వేళల్లో సరైన హెచ్చరిక బోర్డు లు వీధి దీపాల ఏర్పాట్లు లేకపోవడం వలన ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుంది కాబట్టి ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే రక్షణ గోడ నిర్మించడం బలమైన క్రాస్ వ్యాలియర్లు ఏర్పాటు చేయడం హెచ్చరిక బోర్డులు మరియు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు రహదారిని బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు వాహన దారులు విజ్ఞప్తి చేస్తున్నారు అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని భవిష్యత్తులో జరిగే ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలు అంటున్నారు

## బొమ్మనపల్లిలో వి వో భవనం నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ కొంకట మౌనిక



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో నిర్మించనున్న వి.ఓ. (V.O.) భవనం నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక శుభముహూర్తంలో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొంకట మౌనిక మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడంలో ఈ భవనం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న ఈ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి, వార్డు సభ్యులు బడుకోలు దేవేందర్ రెడ్డి, అందె సంపత్, పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు దేశిని రాజయ్య, గంప సత్యం, వి.ఓ.ఏ. అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## నెరవేరిన కొత్తపేట ప్రజల చిరకాల కల కోరిక

● కొత్తపేట నుండి రుద్రంగి మీదుగా వేములవాడ వరకు నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 2 జూన్ 2026** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం కొత్తపేట గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్తపేట--వేములవాడ నూతన బస్ సర్వీస్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ప్రత్యేక చొరవతో ప్రారంభమైంది. ఈ బస్ సర్వీస్‌తో విద్యార్థులకు విద్యాసంస్థలకు చేరుకోవడం మరింత సులభం కానుండగా, మహిళలు, వృద్ధులు, వ్యాపారులు, భక్తులు ఇకపై రవాణా ఇబ్బందులు లేకుండా మెరుగైన రవాణా సౌకర్యం కలిగింది..ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే తన లక్ష్యమని మరోసారి కార్యాచరణతో నిరూపించిన నాయకుడు ఆది శ్రీనివాస్ . గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఆయన తీసుకుంటున్న ప్రతి నిర్ణయం అభివృద్ధి దిశగా మరో ముందడుగుగా నిలుస్తోంది కాగా నూతన బస్సు సర్వీసు మంజూరుచేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు..

## కాళేశ్వరం వైఫల్యాలపై హరీశ్ రావు సమాధానం చెప్పాలి:

● ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 02**కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజలకు సమాధానం చెప్పాలి అబద్ధాలు చెబితేనే హరీశ్ రావుకు నిద్ర పడుతుందని విమర్శ.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారు.రైతు రుణమాఫీని ఏకకాలంలో అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మాణం పూర్తై రెండేళ్లు కూడా గడవక ముందే కుంగిపోవడానికి బాధ్యులెవరో మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడమే హరీశ్ రావు పనిగా మారిందని, రోజూ అబద్ధాలు ప్రచారం చేస్తేనే ఆయనకు నిద్ర పడుతుందని విమర్శించారు. కేసీఆర్, హరీశ్ రావు ఇంజనీర్ల సూచనలను పక్కనబెట్టి డిజైన్లలో మార్పులు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కిందికి వెళ్లే నీటిని మళ్లీ ఎత్తిపోసే విధానాన్ని గొప్పగా ప్రచారం చేశారు. బస్సులు పెట్టి పర్యాటక ప్రదేశంలా చూపించారు. కానీ నేడు ఆ బ్యారేజీలు కుంగిపోయిన విషయం వాస్తవం కాదా?" అని ప్రశ్నించారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (NDSA) నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇప్పటికే అవసరమైన మరమ్మతు పనులు కూడా ప్రారంభించినట్లు తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదు తెలంగాణ సెంటిమెంట్‌ను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతాంగానికి ఆశించిన స్థాయిలో మేలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మితమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) ద్వారా తొలి దశలోనే 5.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందిందని గుర్తు చేశారు.కాళేశ్వరం పేరుతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కనీసం 50 వేల ఎకరాలకు కూడా నీరు అందలేదని, ఇక్కడి నీటిని కొండపోచమ్మ, మల్లన్నసాగర్ రిజర్వాయర్లకు తరలించి ఇతర ప్రాంతాలకు మళ్లించారని ఆరోపించారు.రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంది కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రికార్డు స్థాయిలో 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.అదే విధంగా మార్క్‌ఫెడ్ ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను సేకరించామని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రూ.21 వేల కోట్లతో 25 లక్షల మందికి పైగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రుణమాఫీ వల్ల రైతులు తిరిగి బ్యాంకుల నుంచి కొత్త రుణాలు పొందుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడైనా వచ్చిందా అని ప్రశ్నించారు.త్వరలో రూ.9,000 కోట్ల రైతు భరోసా మూడు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఇప్పటికే రూ.4,000 కోట్లకు పైగా రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు. రానున్న ఏడు రోజుల్లో మిగిలిన రైతులందరికీ ఎకరాకు రూ.6,000 చొప్పున దాదాపు రూ.9,000 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న వడ్లకు రూ.500 బోనస్ వంటి పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుంటే, బీఆర్ఎస్ నేతలు అధికారం కోల్పోయిన అసహనంతో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని సూచించారు. ఈ మీడియా సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పడాల అజయ్ గౌడ్, మెతుకు కాంతయ్య, చెల్లోజు రాజు, చిలుక సతీష్, అర్కూటి సంతోష్, బద్దం అజయ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తపాతం లేకుండా మారణ హోమంను సృష్టించడమే ఎస్ ఐ ఆర్ ముఖ్య ఉద్దేశం పాషా

● బి ఆర్ యస్ ముదిగొండ మండల నాయకులు.
● పౌరుడిని చంపడం కంటే పౌరసత్వంను చంపటం సులువు అంటూ ఆర్ఎస్ఎస్ విధానం



**మన ప్రజావాణి మధిర ఆర్ సి జులై 2**ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో ఓట్ల తొలగింపు ప్రక్రియను మొదలెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే బెంగాల్ రాష్ట్రంలో 93 లక్షలు, తమిళనాడు రాష్ట్రంలో 98 లక్షలు, కేరళలో 20 లక్షల ఓట్లు, ఉత్తర ప్రదేశ్ లో 3కోట్ల 50 లక్షలు, బీహార్లో 63 లక్షలు, అస్సాంలో 50 లక్షల ఓట్లను తొలగించిన కేంద్ర ప్రభుత్వం. ప్రధానంగా తొలగించిన ఓటర్లు ఈ వర్గాలకు చెందిన వారే ముస్లిం మైనార్టీలు, క్రైస్తవులు,దళితులు, ఆదివాసీ గిరిజనులు. ఆర్టిఐ ద్వారా ఎస్ఐఆర్ గురించి ఈసీఐ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ ఐఏఎస్ ఆఫీసర్ చెప్పినాడు ఎస్ఐఆర్ గురించి మాట్లాడాల్సింది రాజకీయ పార్టీలు ఈ నిర్ణయం ఎవరు తీసుకున్నారు తెలియదు. పది రాష్ట్రాల్లో ఏడు కేంద్ర పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే 6 కోట్ల 50 లక్షలు ఓట్లు తొలగించారు ఎస్ఐఆర్ పూర్తి అయితే 16 కోట్ల ఓటర్లను తొలగించాలని బిజెపి ప్లాన్ ఇది ఏ ఓటరు అయినా తొలగించకూడదు మొదట, తొలగించిన ఓటర్లు ఎవరు? ఎందుకు తీశారో కేంద్ర ప్రభుత్వం చెప్పాలి కదా సుప్రీం కోర్టులో కేసు వేస్తే ఎంతమంది అని చెప్పలేకపోవటం దారుణం 63 లక్షల మందిలో బీహార్లో అందరూ భారతీయులే చనిపోయిన వారిని (డి) డెత్ అని చెప్పిన వారిని 36 మందిని సుప్రీంకోర్టులో హాజరు పరిచినారు. వారు మేము ఇంకా బతికే ఉన్నామని సుప్రీం కోర్టుకు తెలిపారు చాలా ఎక్కువమంది ముస్లిం మైనార్టీలు, క్రైస్తవ మైనార్టీలు, దళితులు, ఆదివాసీలు కూలీనాలీ చేసే వారికి అతిముఖ్యంగా మహిళ ఓటర్లను తొలగించారు ఎస్ఐఆర్ ఓటర్లు తొలగింపు మాత్రమే కాదు ఇందులో నకిలీ ఓటర్లను చేర్చే ప్రక్రియ కూడా ఉంది ఎవరు ఈ చేరుతున్న వారు అని ఆలోచిస్తే.........ఒక ఊరిలో ఒక ఇంట్లో 500 మంది ఓటర్లుగా ఉన్నారు. ఆ ఇంట్లో అన్ని మతాలవారు ఓటర్లుగా ఉన్నారు... అన్ని ప్రాంతాలవారు ఓటర్లుగా ఉన్నారు... అన్ని భాషల వారు ఓటర్లుగా ఉన్నారు. కానీ 500 మంది ఓటర్లుగా ఉన్న ఇల్లు ఆ ఊరిలో లేదు అసలు అక్కడ ఇల్లే లేదు.... బీహార్ లో మొత్తం ఓటర్లు ఏడు కోట్ల 30 లక్షల ఓటర్లు అందులో నకిలీ ఓటర్లు ఒక కోటి 14 లక్షలు అదే బీహార్లో ఒకే ఇంట్లో 875 మంది,మరో ఇంట్లో 850 మంది, మరో ఇంట్లో 853 మంది ఓటర్లుగా నమోదయ్యారు. కోటి 14 లక్షల మంది బీహార్ లో డూప్లికేట్ నకిలీ ఓటర్లను చేర్చారు ఇది బిజెపికి ప్రస్తుతం లాభంల ఉన్న భవిష్యత్తులో ఇది ఒక ఎన్నిక లేదా రెండు ఎన్నికలకు మాత్రం పరిమితం కాదు దీని ప్రయోజనం ఉదాహరణ... ఓటర్లుగా లేకపోతే రాజకీయ నాయకులు ఆ ప్రాంతానికి రారు ఆ గ్రామానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావు మౌలిక సదుపాయాలైన నీరు కరెంటు కాలువలు పింఛన్ ఇతర ప్రభుత్వ పథకాలు ఏవి రావు అందరూ ఒకే మతం వారికే ఓటు ఉంటుంది వారికే పథకాలు ఉంటాయి వారికే సౌకర్యాలు ఉంటాయి మిగిలిన వారిని రెండవ పౌరులుగా చూడటం హిందూ రాజ్యంగా ఆర్ఎస్ఎస్ చేయాలనే ప్రయత్నం... మతరాజ్యం ప్రమాదకరం ప్రజలకు మరియు దేశానికి...... దేశ రాజకీయ ప్రక్రియను మార్చి బిజెపి లాగా అన్ని పార్టీలను తయారు చేయటమే ఆర్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశం..... చాలా దేశాలు రాజ్యాంగం రాసుకున్నాయి వాదోపవాదనులు ద్వారా రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పాటు రాజ్యాంగం మన దేశంలో రాసుకున్నాం....... రంగు, జాతి, సంస్కృతి కానివారిని తరిమివేశారు. లేక చంపివేశారు ఇతర దేశాలలో రాజ్యాంగంలో చర్చంతా......గతంలో ఎన్ఆర్సి, సిఏఏ కి వ్యతిరేకంగా పోరాడినాము అలాగే అంతకంటే ప్రమాదకరం ఈ ఎస్ఐఆర్ ను అడ్డుకోవాలి అడ్డుకోకపోతే రెండవ పౌరులుగా మిగిలిపోతాము..... పౌరసత్వం సింపుల్గా తొలగిస్తున్నారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ లీడింగ్ ఆన్ గ్రామసభ, పట్టణాలలో వార్డుకు పోయి బహిరంగంగా ఓటర్ల పేర్లను గట్టిగా చదివి ఉన్నాడా లేదా అని పిలిచి ఓటర్లు పేర్లను చదవాలి. ఇది పారదర్శకంగా జరగాలి ఎక్కడో రూములలో కాదు వార్డులలో జరగాలి... ఎక్కడ ఎప్పుడు సమావేశాలు పెడతారో ముందుగా ఆ ప్రాంత ఓటర్లకు అధికారులు సమాచారం తెలపాలి. యూనివర్సల్ ఎలక్ట్రో రోల్ కొత్తగా నకిలీ ఓటర్లను చేర్చే పద్ధతి వద్దు.... ఉన్న ఓట్లను తొలగించే విధానము వద్దు..రక్తపాతం లేకుండా మారణ హోమంను సృష్టించడమే ఈ ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం పౌరుడుని చంపటం కంటే పౌరసత్వంను చంపటం సులువు అంటూ ఆర్ఎస్ఎస్ ఉద్దేశం ఇది ఈ మధ్య జరిగిన ఎన్నికలలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ నియోజకవర్గంలో తొలగించిన ఓట్లు లక్ష ఓట్లు స్టాలిన్ ఓడిపోయినది కేవలం 5000 ఓట్లతో.... బెంగాల్లో మమతా నియోజకవర్గంలో 50,000 ఓట్లు తొలగించారు ఆమె ఓడిపోయింది కేవలం 10000 ఓట్లతో ఈ దేశం కేవలం నాలుగు రాజకీయ పార్టీల మధ్య జరిగే కొట్లాట కాదు 148 కోట్ల ప్రజల భవిష్యత్తు.... ఇది ప్రజాస్వామ్య దేశం..... 2002లో ఓటర్లగా తల్లిదండ్రులు ఉండే ఓటర్ల లిస్టు ఇప్పుడు కావాలి.. ఫారం 17a......... ఓటు వేసే సమయం 660 నిమిషాలు ఉంటుంది...... ఈ సమయంలో ఎన్ని ఓట్లు పోలవ్వగలవు ఎప్పుడైనా ఆలోచించారా........ ఒక మనిషి ఓటు వేయాలంటే రెండు నిమిషాలు నుండి ఒకటిన్నర నిమిషం సమయం ఈవిమ్ మిషన్కు పడుతుంది.ఎస్ఐఆర్ ద్వారా అన్ని రాజకీయ పార్టీలు కూడా ఒకే విధానాలు పాటించాలనేది ఎస్ఐఆర్ విధానం నేను వ్యతిరేకించేది బిజెపికి మాత్రమే కాదు ఓట్లు ఎన్ని పోలయ్యాయి తర్వాత కౌంటింగ్ తర్వాత ఎందుకు పెరుగుతున్నాయి...... లౌకిక దేశంలో మెజార్టీ అనేది కేవలం అభిప్రాయం మాత్రమే...... మతం మెజార్టీని రాజకీయ మెజార్టీగా బిజెపి మార్చుకుంటున్నారు.... ఇది ఎస్ఐఆర్ 2026 - 2027లోన చేస్తారు మొదట కొందరిని మాత్రమే తొలగించి ఆ తర్వాత కొందరిని నెమ్మది నెమ్మదిగా మొత్తం మన ఇంటిని కూలదోస్తుంది మన ఇంటిని మన ఓటును తొలగించబడుతుంది..... ఈవీఎం టోటల్ బటన్ నొక్కి ఎన్ని ఓట్లు కౌంట్ చేశామో ఫారం 20 లోన సంతకం పెట్టేశారు కదా పోలింగ్ పూర్తి అయ్యే సమయంకి ఒక సంఖ్య వస్తుంది ఎంతమంది ఓటర్లు 17 ఏ ,17 సి ఫారం 20ని సరిచూసుకోవాలి..... ఎన్ని ఓట్లని అది చూసుకోవాలి టోటల్ ఓట్లు ఎలా అనేది పూర్తిగా ఇది మిషన్ దీనికి రుజువు లేదు. ఉదాహరణ...2024 లోక్సభ ఎన్నికలలో బీహార్లో 40 పార్లమెంట్ స్థానాలకు ఐదు విడతల్లో ఎన్నికలు జరిగాయి... తమిళనాడులో 39 ఎంపీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్లో 25 ఎంపీ స్థానాలు ఒకే విడతలో ఎన్నికలు జరిగాయి...ఒరిస్సాలో 20 ఎంపీ స్థానాలకు నాలుగు విడతల్లో ఎన్నికలు ఎందుకు... 42 ఎంపీ స్థానాలు ఉన్న బెంగాల్లో ఐదు విడతలు ఎందుకు........ ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ మరియు ఎన్నికల రోజు జరిగే ప్రక్రియ పొరపాట్లు బాగా గమనించాలి.ఒకే దేశం... ఒకే పార్టీ........ఒకే ఎన్నిక..... ఒకే లీడర్...... ఒకే మతం..... ఒకే పన్ను...... ఒకే భాష... ఇది దేశంలో జరుగుతున్న వాస్తవం.... దేశంలో చలనం చచ్చిపోయింది రోడ్ల మీదకు రాకుండా సోషల్ మీడియాలో అరిస్తే సరిపోతుందా...... దేశంలో జరిగే అన్యాయాలను అక్రమాలను అడ్డుకోవాలి దేశంలో 25% నిరక్షరాస్యత ఉంది... మనదేశంలో పౌష్టికాహారం 35 శాతం మందికి ఇంక అందడం లేదని ప్రపంచ లెక్కలు చెబుతున్నాయి.... చదువుకున్న నిరుద్యోగులు దేశంలో అత్యధిక మంది ఉన్నారు... దేశంలో వైద్యం సక్రమంగా అందడం లేదు..... దేశంలో అసమానతలు పెరిగిపోయినాయి యువత మండిపోతున్నది ఇప్పుడే దేశంలో లీడ్ తీసుకోకపోతే ఇంకెప్పుడు మనకు ఎన్ని మంచి అవకాశాలు రావు దేశ చరిత్ర మార్చబోతున్నారు. ఇంకా కాషాయ జెండా ఎర్రకోట మీద ఎగురవేయాలని చూస్తున్నారు.రాజ్యాంగంని మార్చాలని ప్రయత్నం జరుగుతుంది.

## గుడిపల్లి రైతు వేదికలో ఘనంగా ఉచిత పత్తి విత్తనాల పంపిణీ -- రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి





**దేవరకొండ ప్రజావాణి జులై** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న పలు రైతు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఉచితంగా అందజేస్తున్న పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం ఈరోజు గుడిపల్లి మండలంలోని గుడిపల్లి రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పత్తి విత్తనాలను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సబ్సిడీలు, రైతు సంక్షేమ పథకాల ద్వారా నిరంతరం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పత్తి విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అలాగే పంటలపై అధికంగా రసాయన క్రిమిసంహారక మందులు వినియోగించడం వల్ల భూమి సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుందని తెలిపారు. అందువల్ల అవసరమైన మేరకే క్రిమిసంహారక మందులను వినియోగిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులతో సంప్రదిస్తూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, గుడిపల్లి మరియు గణపురం ఏఈవోలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతు వేదిక సభ్యులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముదిగొండ మండలం పెద్దమండవలో ఇసుక దందా జోరు..!

- కొందరు అధికార పార్టీ పేరు చెప్పుకుని అక్రమ రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు...!
- అధికారులను, కొందరి నాయకులను టార్గెట్ గా బలి చేస్తు ఇసుక దందా చేస్తున్న మాట నిజమేనా...!
- మండలంలో హాట్‌టాపిక్‌గా మారిన వ్యవహారం...!

**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూలై 2** ఖమ్మం జిల్లాముదిగొండ మండలం పరిధిలోని పెద్దమండవ గ్రామంలో అక్రమ ఇసుక రవాణా వ్యవహారం ఇప్పుడు మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది. గ్రామంలో కొందరు వ్యక్తులు అధికార పార్టీ పేరును, నాయకుల పేర్లు అడ్డంగా పెట్టుకుని ఇసుక దందా నడుపుతు న్నారన్న ఆరోపణలు గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి. దీంతో గ్రామంలో రాజకీయంగా, సామాజికంగా ఈ వ్యవహారం తీవ్ర




చర్చకు దారి తీసింది. కొందరు పార్టీ పేరు చెప్పుకుంటూ ఇసుక దందా చేయటం వల్ల ఇటు గ్రామానికే కాదు ఇటు రాజకీయ నాయకులకు, అటు ప్రభుత్వానికీ చెడ్డపేరు వస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పైగా అక్రమ ఇసుక రవాణాపై ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ, రాజకీయ నాయకులు, అధికారులను కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా పెద్దమండవలో ఇసుక అక్రమాలపై చర్చ ముదురుతోంది. అసలు ఈ దందా వెనుక ఉన్నది ఎవరు..! ఎవరె వరిఅండతో ఈ అక్రమాలు సాగుతున్నాయి..!అనే అనుమా నాలు గ్రామంలో వ్యక్తమవుతున్నాయి. గ్రామ ప్రయోజనాలను పక్కనపెట్టి, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, పెద్దమండవలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై దృష్టి సారించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక దందా వెనుక ఉన్న వారెవరైనా సరే బయటకు తీసి, చట్టపరమైన చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు. గ్రామానికి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు అంటున్నారు

# ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్స్‌లో జూలై 2 నుంచి 4 వరకు కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్



**ప్రజావాణి శాయంపేట** గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించాలనే లక్ష్యంతో అపోలో రిచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ వరంగల్ ఆధ్వర్యంలో జూలై 2, 2026 నుండి జూలై 4, 2026 వరకు ప్రత్యేక కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ శిబిరంలో ప్రముఖ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. ఎం. ఫణీంద్ర రోగులను పరీక్షించి వైద్య సలహాలు అందించనున్నారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత కన్సల్టేషన్తో పాటు ECG మరియు 2 డి ఈసిహెచ్ ఓ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించబడతాయి. అలాగే, క్యాంప్‌లో గుర్తించిన అవసరమైన ఇన్వెస్టిగేషన్స్‌పై 50% వరకు ప్రత్యేక రాయితీ అందించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. సమయం: ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు స్థలం: అపోలో రిచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ , కొత్తపేట క్రాస్ రోడ్స్, ఆరేపల్లి, వరంగల్ గుండె నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె దడ, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.

# గ్రామీణ పేద కుటుంబల్లో కొత్త ఆశలు నింపే ఉపాధి హామీ పథకం...

- 125 రోజులకు పెరిగిన ఉపాధి రోజులు..
- ఎమ్మెల్యే గౌతు శిరీష..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా పలాస మండలం తర్లాకోట గ్రామంలో గురువారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష"వికసిత్ భారత్-జి రామ్ జి"పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె అనంతరం చెరువు గట్టుపై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం"వికసిత్ భారత్-జి రామ్ జి" పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఉపాధి హామీ పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు కార్మికులకు రోజువారీ వేతనాన్ని రూ. 312గా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాలకు అదనపు ఉపాధి లభించి వారి జీవనోపాధి మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. అందులో భాగంగానే







చెరువుల గట్లు,రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ విఠల్, సహకార సంఘము అధ్యక్షులు కూర్మారావు,స్థానిక నాయకులు, అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

# నత్తనడకన వర్షపు నీటి కల్వర్టు పనులు.. ప్రజలకు తప్పని ఇబ్బందులు

**రామచంద్రపురం,జూలై 2 ( ప్ర జా వా ణి ):** జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన వర్షపు నీటి కల్వర్టు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపట్టిన ఈ పనులు





నెలల తరబడి పూర్తి కాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నిర్మాణ పనుల కోసం తవ్విన రహదారులను పూర్తిగా పునరుద్ధరించకపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుచోట్ల నిర్మాణ సామగ్రి, ఇనుప రాడ్లు బయటకు కనిపిస్తుండటంతో ప్రమాదాల ముప్పు నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారు, వృద్ధులు, చిన్నారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పనులు ఆలస్యం కావడం వల్ల వర్షపు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నప్పటికీ పనుల్లో ఆశించిన పురోగతి కనిపించకపోవడంతో ప్రభుత్వ నిధుల వినియోగంపై కూడా ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రాంతంలో తగిన హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి వర్షపు నీటి కల్వర్టు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామీణ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- తహశీల్దార్ సునీల్ రెడ్డి, సర్పంచ్ సుమలత

**దంతాలపల్లి జూలై 2 (ప్రజావాణి)**గ్రామీణ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని స్థానిక తహశీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం బాలవికాస ఆధ్వర్యంలో మేడికేర్ హాస్పిటల్ సౌజన్యంతో. దంతాలపల్లి మండలం, రామవరం గ్రామంలో, బాలవికాస ఆధ్వర్యంలో, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీల్ రెడ్డి,గ్రామ సర్పంచ్ సుమలత వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. గ్రామీణ ప్రజలు, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో, అనేక రకాల వైరస్ లు, బ్యాక్టీరియాలు, ప్రబలుతాయని, కావున గ్రామీణ ప్రజలు నీరు ఆహారం కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మెడి కేర్ హాస్పిటల్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి డెంగు మలేరియా జ్వరాలు బిపి షుగర్ వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. వర్షాకాలంలో కొత్తనీటి వల్ల వచ్చే అనర్థాలను గుర్తించాలని



మంచినీటిని శుభ్రతను పాటించాలని అనారోగ్యాన్ని తరిమికొట్టి ఆరోగ్యంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ రాములు మాట్లాడుతూ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం పెట్టడం ముఖ్య ఉద్దేశం సేవ భావంతోటి ప్రజలందరికీ అంబులెన్స్ సౌకర్యము కల్పించి ప్రజలందరికీ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరం గురించి మాట్లాడుతూ బాలవికాస ద్వారా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం చాలా బాగుందని మారుమూల ఉన్న గ్రామీణులకు సౌకర్యాలు కల్పించడం బాలవికాస స్వచ్ఛంద



సేవ సంస్థ ను అభినందించారు. బాలవికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ కోరగానే ఇలాంటిసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ కందునూరి సుకన్య మార్గం శోభారాణి చిలకమర్రి యాక లక్ష్మి, జిపిఓ శిరీష ,పంచాయతి సెక్రటరీ రమాదేవి ,ఉప సర్పంచ్ హైమా నరసయ్య, కరోబార్ పూర్ణ ,అచ్చయ్య ,వార్డ్ నెంబర్లు శ్రీను, కిరణ్ ,స్వరూప, వెంకన్న, సతీష ,రేణుక, మంజుల, గ్రామ నాయకులు చాపల పట్టాభి, ఆమంచి మంజుల, కొండ జానకమ్మ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం డివిజన్ కమిటీ అధ్యక్షుల నియామకం

- టీజీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ప్రకటించిన పరమేశ్వర్‌రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 2 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )**ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ఆ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ప్రకటించారు. మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తో సంప్రదించి ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డివిజన్ అధ్యక్షుల నియామకాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ ఆమోదించారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వచ్చేలా ఆదేశాలు జారీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తారని, పార్టీని పటిష్ఠంగా నిర్మించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి కోరారు. డివిజన్ అధ్యక్షుల వివరాల1. కావలి అనూప్ రాజ్ యాదవ్(13-వంపుగూడ)2. టి.శ్రీహరి(14 -కాప్రా) 3. కేశెట్టి ప్రసాద్(15-ఏ.ఎస్.రావునగర్) 4. కౌకుట్ల ప్రకాశ్ రెడ్డి(16-కుషాయిగూడ) 5. బొడిగ ప్రభు గౌడ్(17-చర్లపల్లి) 6. వడ్లకొండ కృష్ణ(18-శక్తి సాయినగర్) 7. ఎ్ా లి ఎా క ఆంజనేయులు (19-హెచ్.బి.కాలనీ) 8. జమీలా బేగం(20-మల్లాపూర్)9. నూతలకంటి రాజు(21-నాచారం)10. వరకాల మహేష్ యాదవ్(22 -హెచ్.ఎం.టి. నగర్) 11. నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్(23-చిలుకానగర్) 12.ఆకిటి అగం రెడ్డి (24-బీరప్పగడ్డ) 13.కంది శ్రవణ్ కుమార్ రెడ్డి(25-హబ్సిగూడ) 14.పెద్దిరాజు సందీప్ కుమార్(26-రామంతాపూర్) 15.నామ్ రాజి రెడ్డి(27-వెంకట్ రెడ్డి నగర్) 16.ఈగ ఆంజనేయులు ముదిరాజ్(28-ఉప్పల్)

# ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 02.**ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలు అందించాలని అధికారులకు ఆదేశం రిజిస్ట్రేషన్లు, లైసెన్సుల జారీలో జాప్యానికి తావు ఉండొద్దు ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో కార్యాలయంలో రోజువారీ సేవల నిర్వహణ, స్లాట్ల బుకింగ్, డ్రైవింగ్ లైసెన్సుల జారీ, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల అమలుపై అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోనే అన్ని సేవలను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా అందించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సేవల అందింపులో జాప్యం, నిర్లక్ష్యం లేదా అక్రమాలకు ఎట్టి



పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రతిరోజు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు ఎక్కువసేపు వేచి ఉండకుండా వారి పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం తాజాగా సవరించిన మార్కెట్ విలువల



ప్రకారం అన్ని రిజిస్ట్రేషన్లను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సేవలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలని, కార్యాలయాల్లో ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మునిగెల రాజు

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న నూతన అధ్యక్షుడు



**తంగళ్లపల్లి ప్రజావాణి జూలై 2:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ప్రకటించింది. ఇందులో భాగంగా తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సారంపల్లి గ్రామానికి చెందిన మునిగెల రాజును నియమించింది. తన నియామకంపై స్పందించిన మునిగెల రాజు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ జేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మునిగెల రాజు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ వార్త రోజువారీ తెలుగు పత్రికల్లో ప్రచురించే శైలికి అనుగుణంగా రూపొందించబడింది.

# చెన్నారావుపేట పాఠశాలలో డైనింగ్ బల్లల ఏర్పాటు

**చెన్నారావుపేట జూలై 2 ప్రజావాణి** స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల వసతి కొరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సౌజన్యంతో గురువారం డైనింగ్ బల్లల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇల్లా సూరయ్య, అనిల్ పూదోటా, మర్రి రాజు, కోర్పొజు మాంజులరాణి, కన్యధార అనిల్ కుమార్, భూక్యా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 2:** పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన శ్రీ దుబ్బెట సంపత్ కుమార్ -- శ్రీమతి ఉమా రేవతి దంపతుల కుమార్తె వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక మహబూబ్ గార్డెన్స్‌లో నిర్వహించిన వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సలేంద్ర రాములు యాదవ్, పోల్ రాజు, బొల్లం వెంకటేష్, కలవల రవి, బాపు తదితరులు పాల్గొని నూతన దంపతులను అభినందించారు.

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీలో బెజ్జంకి మండల నాయకులకు కీలక పదవులు




**బెజ్జంకి, జూలై 2 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గంలో బెజ్జంకి మండలానికి చెందిన పలువురు నాయకులకు కీలక పదవులు దక్కాయి. పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడిగా, చెట్టి రాజును జిల్లా ప్రధాన కార్యదర్శిగా, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్‌ను జిల్లా కార్యదర్శిగా, శీలం నర్సయ్యను కార్యనిర్వాహక సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతనంగా నియమితులైన నాయకులను అభినందించారు. పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేసి, ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి నూతనంగా నియమితులైన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి అంబేద్కర్ భవన నిర్మాణంలో జాప్యం తగదుబహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్



**ప్రజావాణి శాయంపేట:** మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మరియు అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. శాయంపేట మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ శాయంపేట రైతు వేదిక పక్కనున్న ప్రభుత్వ స్థలంలో వివిధ సందర్భాలలో అంబేద్కర్ భవనం ఏర్పాటు చేస్తామని అందుకు సంబంధించిన ఏర్పాట్లు త్వరగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గతంలో చెప్పారని అన్నారు. నెలలు గడుస్తున్న హామీపై ఎలాంటి పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే భవన నిర్మాణం చేపట్టాలని, అందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, ఉపాధ్యక్షుడు మారపల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు మారపల్లి సుధాకర్ (డాన్), దళిత సంఘం జిల్లా నాయకులు అరికిల్ల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో ఆకస్మిక తనిఖీ.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలో 108 కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి మంతినిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంథని 108 అంబులెన్స్ ని తనిఖీ చేయడం జరిగింది గత కొద్ది రోజులుగా మంతిని డివిజన్లో అందిస్తున్న వైద్య సేవలు వైద్య పరికరాలను ఔషధాల పనితీరు పలు రికార్డులను వాహన స్థితిగతులను పరిశీలించి సంతృప్తి చెందారు రోడ్డు ప్రమాదాలు గానీ గర్భిణీలను ప్రసవ సమయంలో వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో వాతావరణంలో వస్తున్న రెండు మార్పులు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న తరుణంలో సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు 108 సేవలు ప్రజలు అన్ని రకాల ఎమర్జెన్సీలు అంబులెన్స్ లో వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ సుమన్ పైలట్ మల్లేష్ పాల్గొన్నారు

## మంథని ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్







**మంథని నియోజక వర్గం, జూలై 02, ప్రజావాణి:** మంథని ప్రభుత్వ సామాజిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని గురువారం డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పేషెంట్ అటెండర్స్ ను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్స్ తనిఖీ చేసి అనంతరం ప్రతి ఒక్కరు తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రతి వార్డును తిరిగి టాయిలెట్స్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సిబ్బందికి తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పేషెంట్లకు మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా రక్త పరీక్షల నిమిత్తం 20 రూపాయల సంబంధించి వసూలు చేయడం జరుగుతుందని దాని గురించి కలెక్టర్ గారితో మాట్లాడి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ఆసుపత్రిని పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి మంథని ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందజేస్తామని జిల్లా సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. వారి వెంట డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, హాస్పిటల్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ అమల అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలపై విశ్వాసం చాటిన సర్పంచ్

- ప్రైవేట్ స్కూల్ నుంచి తన కుమారుడిని జెడ్పీహెచ్ఎస్‌లో చేర్పించిన లింగ రవి
- ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమ విద్యకు వేదిక అని చాటిన సర్పంచి



**ప్రజావాణి,వర్గల్, జూలై 2:** సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం చౌదరిపల్లి సర్పంచి లింగ రవి ప్రభుత్వ పాఠశాలలపై తన విశ్వాసాన్ని చాటారు. చౌదర్ పల్లి గ్రామ సర్పంచ్ లింగ రవి తన కుమారుడు ప్రదీప్‌ను ప్రైవేట్ పాఠశాల నుంచి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతిలో చేర్పించారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు చేతుల మీదుగా అడ్మిషన్ ప్రక్రియ పూర్తిచేసి ప్రభుత్వ విద్యపై తన నమ్మకాన్ని ఆచరణలో చూపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగ రవి మాట్లాడుతూ తన ముగ్గురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు, మంచి గాలి--వెలుతురు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. చౌదర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు నాయకత్వంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తోందని కొనియాడారు. గత విద్యాసంవత్సరంలో పాఠశాల విద్యార్థి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం, పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు నమోదు చేయడం ప్రభుత్వ పాఠశాలల నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య, విలువలు, సమగ్ర అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్తులకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతోనే తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, ఉపాధ్యాయులు బుచ్చి రాములు, కృష్ణారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర శర్మ, శ్రీపాల్‌రెడ్డి, శైలజ, వెంకటమ్మ, కనకయ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

## జూలై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

- పరిగి కొడంగల్ చౌరస్తాలో పోస్టర్ విడుదల చేసిన ఏఐఎస్ ఫ్,ఎస్ ఫ్ఐ నాయకులు.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 02:** విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కాంక్షిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న చేపట్టబోయే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను గురువారం పరిగి నియోజకవర్గ కేంద్రంలోని కొడంగల్ చౌరస్తాలో విద్యార్థి సంఘాల నాయకులు కలిసి విడుదల చేశారు.?ఈ సందర్భంగా ఏఐఎస్ ఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ మరియు ఏఐఎస్ ఫ్ పరిగి మండల అధ్యక్షుడు గుర్రంపల్లి శివ మాట్లాడుతూ. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. జూలై 10న జరగబోయే విద్యాసంస్థల బంద్‌ను విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఏఐఎస్ ఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ మాట్లాడుతూ. ప్రభుత్వాన్నిబంధనలు పాటించని పాఠశాల గుర్తింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల దోపిడీని అరికట్టాలి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా పెంచిన ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి. కౌన్సిలింగ్ ద్వారా భర్తీ బి-కేటగిరి సీట్లను పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా మాత్రమే భర్తీ చేయాలి. ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడాలి--విద్యను అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజల హక్కుగా మార్చాలి. విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలి.?విద్య అందరి హక్కు వ్యాపారం కాదు అనే ఏకైక నినాదంతో విద్యా రంగాన్ని కాపాడుకోవడానికి ఈ పోరాటం చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఇఓ మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి. స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి జీవో నెంబర్ 7 8 9 రద్దు చేయాలి. ఎన్ఇపి 20-20 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయండి. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి ఐదు లక్షల విద్య భరోసా కార్డులు ఉచిత ల్యాప్టాప్ లు అందించాలి. అద్దె భవనాలల్లో నడుస్తున్న పాఠశాలలు హాస్టల్స్ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి తక్షణమే ప్రారంభించాలి. విద్య హక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25%ఉచిత ప్రవేశాలు కల్పించాలి. రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. అని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఫ్,ఎస్ ఫ్ఐ సంఘాల స్థానిక నాయకులు శ్రీను నాయక్, ఆకాష్ చవాన్, రాజేష్,మహేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్మెట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

- వేద మంత్రోచ్చారణల మధ్య చిన్నారులతో అక్షరాలు దిద్దించిన ఉపాధ్యాయులు
- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పెద్దల ఆశీస్సులు






**ప్రజావాణి నంగునూరు, జూలై 2:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీశ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ రజిత కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు త్రివిక్రమ శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణల మధ్య చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. పిల్లలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, అర్షద్, సునీత, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం

- పరకాల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు



**ప్రజావాణి నంగునూరు, జూలై 2:** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో యూరియా అందించాల్సిన సమయంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి విమర్శించారు. నంగునూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు అందాల్సిన యూరియా పక్కదారి పడుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలోని విత్తన దుకాణాల్లో తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా పత్తి, మొక్కజొన్న విత్తనాల విక్రయం జరిగినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. ఆ దుకాణాల్లో విత్తనాల విక్రయాలను నిలిపివేయడంతో పాటు వాటి లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా బస్తాపై నిర్ణీత ధర కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులను దోపిడీ చేస్తున్న ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూరియా బస్తాపై సుమారు రూ.1,701 సబ్సిడీ అందిస్తోందని అన్నారు. రైతులకు రూ.266కే యూరియా లభిస్తోందని చెప్పారు. అయినప్పటికీ కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయించడం అన్యాయమని పరకాల పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకుని యూరియా సరఫరాను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## అమీన్‌పూర్‌లో రూ.17 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

- 34.50 కిలోల ఎండిన గంజాయితో ఇద్దరి అరెస్ట్.. మరో నిందితుడు పరారీ



**అమీన్‌పూర్, జూలై 2(ప్రజావాణి):** అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు దాడులు నిర్వహించి రూ.17 లక్షల విలువైన 34.50 కిలోల ఎండిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ ఎస్‌వోటీ (కుత్బుల్లాపూర్) బృందం, అమీన్‌పూర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రంలోని మల్కంగిరి నుంచి మహేంద్రా బొలెరో పికప్ వాహనం (నంబర్ OD 30 A 7774)లో గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం ఒఆర్ఆర్ సుల్తాన్‌పూర్ ఎగ్జిట్-4 వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా వచ్చిన బొలెరో పికప్ వాహనమును తనిఖీ చేయగా, ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య అరల్లో దాచిన 17 ప్యాకెట్లలో 34.50 కిలోల ఎండిన గంజాయి లభించింది. ఈ కేసులో ఒడిశాకు చెందిన సుమిత్ బిపారి (25),బాబుల్ మండల్ (29)లను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు సుఖ్‌దేవ్ పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. విచారణలో ఒడిశా నుంచి హైదరాబాద్‌లోని స్మోకర్లకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో 34.50 కిలోల గంజాయి, మహేంద్రా బొలెరో పికప్ వాహనం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌ను శేరిలింగంపల్లి డీసీపీ చెన్నూరి శ్రీనివాస్, ఎస్‌వోటీ డీసీపీ పీ. శోభన్ కుమార్, ఆర్.సి పురం ఏసీపీ చి.వై. శ్రీనివాస్ కుమార్, అమీన్‌పూర్ ఎస్‌హెచ్ఓ పీ. నరేష్ తదితర పోలీసు అధికారులు పర్యవేక్షించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1908, సమీప పోలీస్ స్టేషన్ లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# మంథని ప్రభుత్వ లైబ్రరీలో కనీస వసతులు కరువు

● బీజేపీ నాయకుల ఆగ్రహం

**మంథని నియోజక వర్గం, జులై 02, ప్రజావాణి:** మంథని, జూలై 2: మంథని ప్రభుత్వ గ్రంథాలయాన్ని బీజేపీ మంథని టౌన్ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. లైబ్రరీలో గత రెండు నెలలుగా లైబ్రేరియన్ లేకపోవడం,కంప్యూటర్లు పనిచేయకపోవడం, విద్యార్థులకు సరిపడా కూర్చునే స్థలం లేకపోవడం, కోరిన పుస్తకాలు, జర్నల్స్ అందుబాటులో లేకపోవడం, ఇంగ్లీష్ పత్రిక కూడా లేకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు.లైబ్రరీ పరిసరాలు పిచ్చిమొక్కలు,చెత్తతో నిండిపోయి నిర్వహణ లోపించిందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి ఆధునిక సౌకర్యాలతో కొత్త గ్రంథాలయ భవనం



నిర్మించాలని, పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులు,



నిరుద్యోగులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలి

● మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు



**రాయికల్; జూలై 02(ప్రజావాణి)** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పిలుపునిచ్చారు. గురువారం రాయికల్ మండలంలోని కుర్మపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఏఏపీసీ చైర్మన్, సభ్యులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి దాదాపు 30 మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడానికి చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు, మెరుగైన విద్యాబోధన ఉంటుందని తెలిపారు.గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం 30 మంది విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్కులు, పెన్సిల్ ప్యాకెట్లు, రబ్బర్లు, బలపాల ప్యాకెట్లు అందజేయగా ఆయనను ఘనంగా సన్మానించారు. పాఠశాలను అభివృద్ధిలో ముందుంచుతానని సర్పంచ్ మ్యాకల మల్లేశం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలిగేటి రాజకిశోర్, అల్లీపూర్, తాట్లవాయి సముదాయ ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, బోగ రమేష్, ఏఏపీసీ చైర్మన్ దయ్యాల కొమురవ్వ, జె.రాజేందర్, వోడ్నాల ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు

● ప్రజల సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు

**రాయికల్: జూలై 02 (ప్రజావాణి)**రాయికల్ పట్టణ కేంద్రంలో గురువారం శ్రీ పెద్దపోచమ్మ తల్లి బోనాల వేడుకలను కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ దేవత అయిన పెద్దపోచమ్మ తల్లి ఆలయానికి సంఘం సభ్యులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. 'ముక్కోటి దేవతలకు ముందుగా పోచమ్మ' అనే స్థానిక ఆచారాన్ని అనుసరిస్తూ గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.బెల్లం నైవేద్యంతో కూడిన బోనాలను తలపై మోసుకుంటూ, గొర్రెపోతులు, కల్లు, సాకలతో ఆలయానికి



చేరుకున్నారు. పసుపు, కుంకుమ, చీరెలు, సారెలు, నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజలు, పంటలు, పశు సంపదకు ఎలాంటి ఆపదలు రాకుండా పెద్ద పోచమ్మ తల్లి కాపాడాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొత్తపెల్లి గంగారాం, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్తపెల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపెట రాజేష్, కార్యవర్గ సభ్యులు గంగాధరి రాజేశం, కొత్తపెల్లి చిన్న గంగారాం, గంగాధరి గంగాధర్, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ విద్య పిల్లలకు పునాది

● సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్



**రాయికల్; జూలై 02(ప్రజావాణి)** అంగన్వాడీ విద్య పిల్లలకు పునాదిగా ఉంటుందని, ప్రైవేటు పాఠశాలల్లో విద్య పిల్లల మెదడుపై భారం పడి ఎదుగుదలను కుంటుపరుస్తుందని శివాజీనగర్ గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ అన్నారు.గురువారం రాయికల్ మండలం వడ్డెరకాలనీ (శివాజీనగర్) గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 'అమ్మ మాట- అంగన్వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 3 నుండి 6 సంవత్సరాల చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య అందుతుందని, తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమీర్,వార్డు సభ్యులు మాధురి మురళి, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి,అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, కారోబార్ జలంధర్, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి

● అడిషనల్ కలెక్టర్ బి.రాజగౌడ్
● చిల్డ్రన్స్ పార్కు పనుల జాప్యంపై అసంతృప్తి, కాంట్రాక్టర్‌కు నోటీసులు

**రాయికల్: జూలై 02 (ప్రజావాణి)**రాయికల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న అమృత్ 2.0 అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బి.రాజగౌడ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పట్టణంలోని చిల్డ్రన్స్ పార్కును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. పార్కు అభివృద్ధి పనులు నిర్దేశిత వేగంతో కొనసాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ కలెక్టర్, పనులు ఆలస్యం చేసిన సంబంధిత కాంట్రాక్టర్‌కు వెంటనే నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.



అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పనుల పురోగతిపై



వివరాలు అడిగి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్,స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 4వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సమావేశం



**మంథని నియోజక వర్గం, జూలై 02, ప్రజావాణి:** మంథని పట్టణంలోని 4వ వార్డు లైన్‌గడ్డ అంగన్వాడీ కేంద్రంలో తల్లులు, గ్రామ పెద్దలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు పాల్గొని చిన్నారుల పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు.

అనంతరం ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, గుడ్లు, పాలను చిన్నారులకు పంపిణీ చేశారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే సమాజానికి బలమైన భవిష్యత్తు అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చంటమ్మ, ఆశా వర్కర్ అనురాధ,తల్లులు పాల్గొన్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

● గురువారం మంథనిలో ఓ మోస్తరు వర్షం

**మంథని నియోజక వర్గం, జూలై 02, ప్రజావాణి:**మంథనిలో గురువారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు గత వారం నుంచి అప్పుడప్పుడు వస్తున్న జల్లులకు వరి విత్తనాలతో నారుమల్లు సిద్ధం చేసుకుంటున్నారు.

తెలంగాణలో భారీ వర్షాలు:

తెలంగాణలో పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుండగా మరికొన్ని జిల్లా ల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. అయితే, తాజాగా వాతావరణ శాఖ అధికారులు రాష్ట్ర ప్రజలకు వర్షా లపై కీలక విషయా న్ని వెల్లడించారు. ఇవాళ,రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడతాయని, వాతావరణ శాఖ వెల్లడించింది.దేశవ్యాప్తంగా నైరు తి రుతుపవనాలు విస్తరించాయి. మొన్నటి వరకు కాస్త నెమ్మదిగా ముందుకు కదలిన రుతుపవనాలు.. గత నాలుగు రోజులుగా వేగం పుంజుకున్నాయి. ఈ కారణంగా రాబోయే 24గంటల నుంచి 72గంటల వ్యవధిలో తెలంగాణతోపాటు దేశంలోని మరో 23 రాష్ట్రాల్లో భారీ నుండి



అతిభారీ వర్షాలు నమోద య్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.మరోవైపు.ఈ వారంలో బంగాళా ఖాతంలో వరుసగా రెండు శక్తివంతమైన అల్ప పీడన ప్రాంతాలు ఏర్పడనున్నాయని వాతావరణ శాఖ అధికారులు అం చనా వేస్తున్నారు. ఈ కారణంగా రుతుపవనాలు మరింత బలపడి విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెబుతున్నారు.వాతావరణ శాఖ అధికారులు అంచనా ప్రకారం.. జులై 1వ తేదీ నుంచి జులై 4వ తేదీ వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోద య్యే అవకాశం ఉంది.ముఖ్యంగా ఈరోజు బుధవారం అదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షా లు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.వర్షాలతో పాటు పలు ప్రాంతాల్లో భారీగా ఈదురు గాలు లు వీచే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతోపాటు పలు ప్రాంతాల్లో పిడుగులు కూడా పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.వర్షాలు,ఈదురుగాలుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌లు ఉన్న ప్రాంతాల్లో వేచి ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# వేములవాడలో వీధి కుక్కల బీభత్సం.. మహిళపై దాడి -- వెంటనే స్పందించి చికిత్స అందించిన ఫీర్ మహమ్మద్

**ప్రజావాణి వేములవాడ టౌన్ 2 జులై 2026**
వేములవాడ పట్టణంలోని 11వ వార్డు భవాని నగర్‌లో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గురువారం ఓ మహిళపై వీధి కుక్క అకస్మాత్తుగా దాడి చేసి తీవ్రంగా కాటు వేయడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఫీర్ మహమ్మద్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధిత మహిళను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



అక్కడ ఆమెకు అవసరమైన వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకుని, అనంతరం సురక్షితంగా ఆమెను ఇంటి వద్దకు చేర్చారు.ఈ ఘటన అనంతరం ఫీర్ మహమ్మద్ మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి వీధి కుక్కల సమస్యను వివరించారు. భవాని నగర్‌తో పాటు పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా వీధి కుక్కల బెడద పెరుగుతోందని, ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.దీనిపై స్పందించిన మున్సిపల్ అధికారులు వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారుస్థానిక ప్రజలు కూడా భవాని నగర్‌తో పాటు పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి...!

**రాయికల్; జూలై 02 (ప్రజావాణి):**విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు తాలూకా శ్రీరామ్, గుమ్మడి అక్షర ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులను శాలువా,మెమెంటో లతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు.తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు.ఉత్తమ మార్కులు,బాసర



ట్రిబుల్ ఐటీ లో సీట్లు వచ్చేలా విద్య బోధన చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా అభినందించార.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,ఆడెపు రాం ప్రసాద్,పులి రమేష్, సాంబారు శ్రీనివాస్,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్,రవీందర్, మల్లేశం,నాగరాజు,వద్మజ, తిరుమల,గంగాధర్, సత్యనారాయణ, శివానందం, యాస్మిన్ ఫాతిమా,శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 17 గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాల మంజూరు.. సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజావాణి నంగునూరు, జూలై 2:** నంగునూరు మండలంలోని 17 గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాలు మంజూరైన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి హనుమంతరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ మహిళల సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళా సమాఖ్య భవనాల ద్వారా సమావేశా లు, శిక్షణా కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు ఒకేచోట నిర్వహించే అవకాశం కలుగుతుందని తెలిపారు. గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశా లు విస్తరిస్తాయని, సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని పేర్కొన్నారు. మంజూరైన భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, విక్రం రెడ్డి, బస్వా రాజు రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 111 జీఓ పరిధిలో అక్రమ నిర్మాణం..?

- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం
- ఫిర్యాదులు చేసినా చర్యలు లేవని ఆరోపణలు
- నిర్మాణ అనుమతులపై విచారణ చేపట్టాలని డిమాండ్




**షాబాద్, జులై 02( ప్రజావాణి)** షాబాద్ మండల పరిధిలోని సోలిపేట్ గ్రామ పంచాయతీలో 111 జీఓ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టాలంటే సంబంధిత శాఖల నుంచి ప్రత్యేక అనుమతులు తప్పనిసరి అయినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.ఈ అక్రమ నిర్మాణంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో 111 జీఓ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, రికార్డులను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మహమ్మద్ మదర్ సేవా గుణం: ప్రభుత్వ బడి పిల్లలకు బ్యాగులు, పండ్ల పంపిణీ





**పుల్కల్,జూలై02** నేటి సమాజంలో కొందరు వ్యక్తులు తమ సేవా గుణంతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అండగా నిలవడమే నిజమైన సమాజ సేవ అని నిరూపించారు పుల్కల్ మండలం ముద్దాయిపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ మదర్. గురువారం ముద్దాయిపేట్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ముఖాల్లో మురిపెం మెరిసింది. మహమ్మద్ మదర్ తన సొంత నిధులతో పాఠశాల విద్యార్థులకు అవసరమైన నూతన పాఠశాల బ్యాగులు, పెన్నులను స్వయంగా పంపిణీ చేశారు. పేదరికంతో బాధపడే విద్యార్థులకు ఈ విద్యా సామగ్రి ఎంతో ఊరటనిస్తుందని, వారు మరింత ఉత్సాహంతో చదువుకోవడానికి ఇది దోహదపడుతుందని ఉపాధ్యాయులు కొనియాడారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా పిల్లల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని మహమ్మద్ మదర్ విద్యార్థులకు అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను కూడా అందజేశారు. సొంత లాభాన్ని చూసుకోకుండా గ్రామంలోని ప్రభుత్వ బడి పిల్లల కోసం తన సొంత డబ్బును ఖర్చు చేసి పెద్ద మనసు చాటుకున్న మహమ్మద్ మదర్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

# నూతన తహసీల్దార్, ఎస్సైలకు చిగురుమామిడి గ్రామపంచాయతీ పాలకవర్గం ఘన సన్మానం





**చిగురుమామిడి, జూలై 2:** చిగురుమామిడి మండలంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కొండం కనకయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) జగదీశ్వర్‌లను చిగురుమామిడి గ్రామపంచాయతీ పాలకవర్గం గురువారం వారి కార్యాలయాల్లో శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని పాలకవర్గ సభ్యులు అధికారులను కోరారు. అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, ఉపసర్పంచ్ కాశబోయిన విజయరాజు, వార్డు సభ్యులు రాకం అంజవ్వ, వేల్పుల భాగ్యతో పాటు ఇతర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 4వ తేదీన రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

- 3వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తు చేయాలి



**ప్రజావాణి నంగునూరు, జూలై 2:** రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 4 వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ తెలిపారు.మొదటి, రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం ఖాళీగా ఉన్న సీట్లను మెరిట్, రిజర్వేషన్ నిబంధనల మేరకు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను పొందాలని చెప్పారు. భర్తీ చేసిన దరఖాస్తులను ఈ నెల 3వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలలోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు జూలై 4వ తేదీన ఉదయం పది గంటలకు కళాశాలలో తప్పనిసరిగా హాజరు కావాలని చెప్పారు. ఆ తర్వాత వచ్చే వారికి ప్రవేశం కల్పించబోమని స్పష్టం చేశారు. స్పాట్ అడ్మిషన్ పొందే అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వర్తించవని తెలిపారు. నిర్దేశిత ఫీజును స్వయంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.అభ్యర్థులు తమ వెంట పాలీసెట్-2026 హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, ఎస్ఎస్‌సీ మెమో, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్(టీసీ), 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, అసలు ప్రతులతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అవసరమైన ధ్రువపత్రాల్లో ఏదైనా లేకపోయినా లేదా నిర్ణీత ఫీజు చెల్లించకపోయినా సీటును కేటాయించబోమని ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ వివరించారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు..!

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 691.13 మెట్రిక్ టన్నులు (15,359 బస్తాలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 920.02 మెట్రిక్ టన్నులు (20,445 బస్తాలు), మార్క్ ఫెడ్ ఖమ్మం వద్ద 7,656.16 మెట్రిక్ టన్నులు (1,70,137 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991.51 మెట్రిక్ టన్నులు (22,034 బస్తాలు), కమీషనర్ రిజర్వ్ పూల్ (సీఆర్‌పీ)లో 6,898.05 మెట్రిక్ టన్నులు (1,53,290 బస్తాలు) నిల్వ ఉన్నాయని తెలిపారు.2026 జూలై 2 నాటికి జిల్లాలో మొత్తం 17,156.88 మెట్రిక్ టన్నుల యూరియా (3,81,264 బస్తాలు) అందుబాటులో ఉందని పేర్కొన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు యూరియా యాప్ ద్వారా 56,926 మంది రైతులు 1,80,738 బస్తాలను బుక్ చేసుకొని, 1,60,316 బస్తాలను కొనుగోలు చేశారని తెలిపారు. యూరియా యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని వివరించారు.రైతు సోదరులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ప్రతి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని, రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మినీ ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 02** పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పరిశీలించారు. పట్టణంలోని 1వ వార్డు బంధంపల్లి చెరువు కట్ట వద్ద అమృత్--2.0 పథకం కింద రూ.3.14 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మినీ ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని వినియోగించి వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, భవిష్యత్తులో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా అన్ని పనులు చేపట్టాలని సూచించారు.అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని, అవసరమైన సౌకర్యాలు కల్పించి పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డీ వో గంగయ్య మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, స్థానిక 1వ వార్డు కౌన్సిలర్ పురెల్ల శైలజ--సుధాకర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం ఏ ఈ సతీష్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైతాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

- జీం2 వరకే అనుమతులు.. అంతకుమించి నిర్మాణాలన్నీ అక్రమమే
- ఎంపీఓ నాసరయ్య హెచ్చరిక
- నోటీసులు ఇచ్చినా పట్టించుకోని ఇంటి యజమానులు







**షాబాద్//, జూలై 02( ప్రజావాణి)** షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై గ్రామ పంచాయతీ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది.ఎంపీఓ నాసరయ్య గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణా ఇళ్లకు నోటీసులు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామంలో జీం2 (గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులు) వరకు మాత్రమే భవన నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయని, అంతకుమించి నిర్మిస్తున్న భవనాలన్నీ నిబంధనలకు విరుద్ధమైనవేనని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపట్టిన పలువురు ఇంటి యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ, కొందరు వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్మాణ పనులను కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే కూల్చివేత చర్యలకూ వెనుకాడబోమని ఎంపీఓ హెచ్చరించారు. గ్రామంలో అక్రమ నిర్మాణాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని, భవన నిర్మాణం చేపట్టే ప్రతి ఒక్కరూ ముందుగా సంబంధిత అనుమతులు తీసుకుని నిబంధనలకు అనుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఉప సర్పంచ్ వీర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు.భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం గుడ్డు, వెజిటబుల్ బిర్యానీ, పప్పు, సాంబారు అందిస్తున్నారా, ఆహారం పరిశుభ్రంగా తయారవుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగించాలని, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి తాజా కూరగాయలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణిజెర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమీషనర్ రామచందర్ రావు, ఎంఈవో చావా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో ప్రతి వివరాన్ని అత్యంత బాధ్యతతో నమోదు చేయాలని సూచించారు.గురువారం వైరా పట్టణంతో పాటు కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న విధానం, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ నిష్పాక్షికంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు.ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు



అందజేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారాలు పంపిణీ చేసే సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలు, అపోహలను నివృత్తి చేసి, అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేదా అపోహలకు తావులేకుండా చైతన్యం కల్పించడం బీఎల్ఓల ముఖ్య బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట





కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, సూపర్వైజర్లు, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భవనానికి భూమి పూజ





**చెన్నారావుపేట జూలై 2 ప్రజావాణి** మండలంలోని అమీనాబాద్‌లో రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి, బాపునగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, సర్పంచ్ దారా రంజిత్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల సంక్షేమానికి, పేదల ఆర్థికాభి వృద్ధికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, త్వరలోనే లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురహరి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్‌రెడ్డి, బండి హరీష్,పీఆర్ ఏఈ ఉదయ్ కుమార్, శ్రీలత,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఏలినో ప్రభావంతో తాగు నీటి కష్టాలు వస్తాయని ముందస్తుగా ఆలోచించి స్థానిక మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి,, ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు

● భాస్కర్ రావు చెరువును నింపారు



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 02** ఏలినో ప్రభావంతో తాగు నీటి కష్టాలు వస్తాయని ముందస్తుగా ఆలోచించి స్థానిక మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి,, ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు,, ఆధ్వర్యంలో ముదిమాణిక్యం మేజర్ కాల్వ గేట్లు లీకేజ్ కావడంతో ఎన్ఎస్పి అధికారులతో మాట్లాడి అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి భాస్కర రావు చెరువును నింపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పేర్ల లింగయ్య మాజీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు గుండా సీతారామయ్య నాగ శేషు మనీ తదితరులు పాల్గొన్నారు

# సింగూరు ప్రాజెక్టు పనులను తరిత్వగతిన పూర్తి చేయండి

■ అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
■ మరమ్మత్తుల పేరుతో ప్రాజెక్టు అడుగంటి పోయింది
■ ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు నీరు అందేనా

**ప్రజావాణి పుల్కల్ జూలై 2.** ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం29.918 టిఎంసిల నీరు ప్రాజెక్టులో ఉండేది అట్టి నీటితో త్రాగడానికి ఇతర ప్రాంతాలతో పాటు పట్టణాలకు సైతం ఇట్టి నీటిని త్రాగడానికి వదిలేవారు గత సంవత్సరం పూ సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు అట్టి పనులు పూర్తి కాకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు పూర్తి స్థాయిలో ప్రాజెక్టు నిండినప్పటికీ ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంది అనే సాకుతో ప్రాజెక్టులో ఉన్న నీటిని వృధాగా మొత్తం మొత్తం నీటిని దిగువకు వదిలారు ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురువకపోతే ప్రాజెక్టు నిండే అవకాశాలు లేవు కావున ప్రాజెక్టు ఎడమ కాలువ పై వేల మంది రైతులు కాలువ నీటి కోసం ఎదురుచూస్తున్నారు కావున మంత్రి దామోదర్ రాజనర్సింహ వెంటనే స్పందించి అట్టి పనులను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని వారు అన్నారు లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని









వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# క్యూ న్యూస్ రిపోర్టర్ గీస మధు యాదవ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

● తంగళ్లపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



**తంగళ్లపల్లి ప్రజావాణి జూలై 02** తంగళ్లపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్యూ న్యూస్ రిపోర్టర్ గీస మధు యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కేక్ కట్ చేసి గీస మధు యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వృత్తి జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మాందాటి తిరుపతి యాదవ్, కోశాధికారి మోతే మహేష్ యాదవ్, జక్కుల శ్రీశైలం యాదవ్‌తో పాటు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ గడ్డం సుధాకర్‌ను మర్యాదపూర్వక జర్నలిస్టులు

**జమ్మికుంట జూలై 02 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గడ్డం సుధాకర్‌ను స్థానిక జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ జమ్మికుంట ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జర్నలిస్టులు కోరారుతహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశంలో జమ్మికుంట ప్రాంత అభివృద్ధి రెవెన్యూ సేవల సత్వర అందుబాటు భూ సమస్యల పరిష్కారం ధరణి సంబంధిత అంశాలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి పలు అంశాలపై చర్చ జరిగింది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకమైన పాలన అందించేందుకు తాను కట్టుబడి ఉన్నానని తహసీల్దార్ గడ్డం సుధాకర్ పేర్కొన్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారుముఖ్యంగా రైతులు పేదలు వృద్ధులు ప్రభుత్వ సేవల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించినట్లు తెలిపారుఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్



రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే రెవెన్యూ శాఖ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించే అధికారులకు ఎల్లప్పుడూ మీడియా సహకారం ఉంటుందని పేర్కొన్నారుజర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ అభివృద్ధికి తమవంతు బాధ్యత నిర్వర్తిస్తున్నారని ప్రజల ప్రయోజనాల కోసం అధికారులు మీడియా పరస్పర సహకారంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలిసిందిఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ ఎంఏ రషీద్ దాట్ల శ్రీనివాస్ కొంగల కుమార్ జి అఖిల్ వంశీ తిప్పారపు రవీ కుమార్ తదితర జర్నలిస్టులు పాల్గొని నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.





# మున్సిపాలిటీ పరిధిలోని వీణవంక రోడ్డు డ్రైన్ పరిశీలించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







జమ్మికుంట పట్టణ పరిధిలోని వీణవంక రోడ్డు ప్రధాన డ్రైన్ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ వర్షకాలం దృశ్య వరదనీటి ఎక్కువగా రావడంతో పక్కన ఉన్నటువంటి 24వ వార్డుకు వరద నీరు వెళ్ళడం జరిగిందని తెలుపుతూ వరద నీరు పక్క వార్డుకు వెళ్లకుండా నేరుగా నాయిని చెరువు మత్తడినీ వరకు వెళ్లేందుకు గాను వీణవంక రోడ్డు కొత్త డ్రైన్ నిర్మాణం కోసం అవసరమైన నిధులకోసం త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి టి పి ఎస్.రాజ్ కుమార్ ఏఈ వికాస్ ఆర్.బిఏఈ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోమౌళిక సదుపాయాలు కల్పించాలి.

● ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్,

**ప్రజావాణి వేములపల్లి జూలై 2:**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోఆఫీసు ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం వినతి పత్రం అందజేసి 0 అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలతోనే విద్యార్థులకు స్వాగతం పలినటువంటి పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థినీలకు కనీసం బాత్రూం సౌకర్యం లేకపోవడం చాలా దుర్మార్గమన్నారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో కనీసం బాత్రూం సౌకర్యం లేవంటే ప్రభుత్వాలు నిద్రపోతున్నాయని ప్రశ్నించారు.



అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం బిల్లు విడుదల చేయకుండా విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలన్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు రాకపోవడం చాలా బాధతొ వున్నారని అన్నారు. సరైన సదుపాయాలు కనీసం మౌలిక సదుపాయా లు కల్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలంటే ఏ విధంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోకి వస్తారో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో చదువు కున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ మరియు కావాల్సిన కనీసం మౌలిక సదుపాయా లు కల్పించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన లకు పూనుకుంటామనీ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్,అంజి , శ్రీను,మనోజ్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,

**ప్రజావాణి వేములవాడ టౌన్ 2 జులై 2026** వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలానికి చెందిన తీపిరెడ్డి చిన్నారెడ్డి అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల విలువ గల గ్రాజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## వెంకటేశ్వర్లపల్లి పంచాయతీ పరిధిలో వృద్ధురాలికి అండగా నిలిచిన 3వ వార్డు సభ్యులు బండారి ప్రశాంత్







**జమ్మికుంట జులై 02 (ప్రజావాణి):** జమ్మికుంట మండలంలోనివెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు పక్కన తాత్కాలిక గుడిసెలో నివసిస్తున్న ఓ నిరుపేద వృద్ధురాలి దయనీయ పరిస్థితి గురించి సమాచారం అందిన వెంటనే 3వ వార్డు సభ్యులు బండారిప్రశాంత్. స్పందించారువర్షాకాలంలో గుడిసె పైకప్పు పూర్తిగా దెబ్బతినడంతో వర్షపు నీరు లోపలికి చేరి వృద్ధురాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆయన వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు అనంతరం స్వంత ఖర్చుతో తాడిపత్రిని అందించి గుడిసెకు కొత్త కవరింగ్ ఏర్పాటు చేయించి వర్షపు నీరు లోపలికి రాకుండా చర్యలు చేపట్టారుఈ సందర్భంగా వృద్ధురాలిని పరామర్శించిన బండారి ప్రశాంత్ అవసరమైన సహాయం ఎప్పుడైనా అందిస్తానని భరోసా ఇచ్చారుఈ సహాయం అందుకున్న వృద్ధురాలు బండారి ప్రశాంత్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ తన కష్టసమయంలో అండగా నిలిచినందుకు ఆనందం వ్యక్తం చేశారుసేవే లక్ష్యంప్రజల సంక్షేమమే ధ్యేయంఅనే నినాదంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న బండారి ప్రశాంత్ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.

## మాజీ స్పీకర్ మధుసూదనా చారి ఏడి అంటూ భూపాల్ పల్లి నియోజకవర్గం ఎదురుచూపులు



**జయశంకర్ భూపాలపల్లి, జూలై 02 ప్రజావాణి ప్రతినిధి :-** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మాజీ స్పీకర్ మధుసూదనాచారి ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవిలో ఉండడం జరిగింది అందులో ప్రతిపక్ష నేత గా స్వీకరిస్తున్నారు ఆయన ఎక్కడ ఉన్నాడు అంటూ భూపాలపల్లి ఎదురుచూపులు చూస్తున్నాయి ఆయన ఉన్నప్పుడు ప్రజల వైపు తిరుగుతూ ప్రజలు నా వాళ్ళు అంటూ ప్రజల కోసం నేను పని చేస్తానని ఎన్నో పనులు చేసి భూపాలపల్లి ని జిల్లాను చేసి ఆయనను చేసింది ఆయనే ఆయన లేకపోతే భూపాలపల్లి జిల్లా లేదు అభివృద్ధి లేదు అంటూ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ఆయన లేని చోటు ఇప్పుడు మాకు తెలుస్తుంది అంటూ ప్రజలు అంటున్నారు ఆయన మాకు కావాలి ఇప్పుడు ఆయన చేసిన పని బాగుంది అంటూ ప్రజలు అంటున్నారు ఆయన లేనిది భూపాలపల్లి లేదు ఆయన మాకు ఎక్కడ ఉన్న మాకు క్షేమం కోరడానికే తప్ప అపక్షేమం కోరలేదు ఇప్పుడు భూపాలపల్లిలో ఎకరేజ్ జెండా టిఆర్ఎస్ ఆయన మాకు కావాలి అంటున్న ప్రజలు మేము దేనికైనా సిద్ధం ఆయన లేనిది మేమెందుకు ఇక్కడ అంటూ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ప్రతి ఊరు తిరిగి పల్లెనిద్రలు చేసి అని ఊరికి ఏం కావాలి ఏ పని కావాలి అని ఆయన చూసి చేసేవారు అని అంటున్న సిరికొండ మండ అంటున్న ప్రజలు ఏది ఏమైనా భూపాలపల్లి మధుసూదనాచారి రావాల్సిందే మేము గెలపాల్సిందే అంటున్న ప్రజలు

## ఆబేద్ అల్లుని జన్మదిన వేడుకలు ఘనంగా

**మన సమగ్ర ప్రజావాణి జులై 02 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీజేవైఎఫ్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆబేద్ అల్లుని జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజేవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, జిల్లా సభ్యులు, అందోల్ నియోజకవర్గ యూనియన్ సభ్యులు చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో పలువురు నాయకులు, సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.





## గడ్డివానిపల్లి ప్రాథమిక పాఠశాలను రీ ఓపెనింగ్ చేసిన డిఇఓ సర్పంచ్

- తన ఇద్దరుపిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపి మిగతా పిల్లల తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలిచిన గడ్డివానిపల్లిసర్పంచ్ గడ్డి శ్రీనివాస్







**జమ్మికుంట జులై 02 (ప్రజావాణి)**ఇల్లంతకుంట మండలం లోగడ్డివనిపల్లి గ్రామంలో గత మూడు సంవత్సరాలు గా పాఠశాలను మూసి వేయడం జరిగింది గడ్డివానిపల్లి గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ చొరవతో ముందుగా సర్పంచ్ పిల్లలను ప్రభుత్వ స్కూలుకు పంపిస్తామని హామీ ఇచ్చి మిగతా పిల్లల తల్లిదండ్రులను కలిసి వారికి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే వచ్చే ప్రయోజనాలు మరియు సౌకర్యాల గురించి గురించి క్లుప్తంగా వివరించి గత 15 రోజులుగా పంచాయతీ సెక్రెటరీ సహకారంతో నిరంతరం ప్రయత్నం చేసి ప్రైవేట్ స్కూలుకు వెళ్తున్న పిల్లలను మాన్పించి ప్రభుత్వ స్కూలుకు పంపేలాచేయడం జరిగిందిసర్పంచ్ ప్రత్యేక చొరవతో ఎంఈఓ డీఈఓ ని కలిసి మాకు చాలా చురుకైన ఉపాధ్యాయులు మా పాఠశాలకు కావాలని కోరడం జరిగింది దానిపై అధికారులు సానుకూలంగా స్పందించి ఈరోజు స్కూల్ రీఓపెనింగ్ కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి రావడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలకు పిల్లల తల్లిదండ్రులకు గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది

# మలక్ పేట్ యశోద హాస్పిటల్ లో అద్భుతం అరుదైన హార్ట్ బైపాస్ సర్జరీ విజయవంతం

- డాక్టర్ వెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో చికిత్స







**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా:**మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యంత క్లిష్టమైన లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ వ్యాధికి అరుదైన బీటింగ్ హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స విజయవంతం లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ (ఎల్ ఏ ఏం సి ) అనేది గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమనిలో ఏర్పడే అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. ఈ ధమనిలో తీవ్రమైన అడ్డంకి ఏర్పడితే భారీ గుండెపోటు, గుండె వైఫల్యం, ఆకస్మిక మరణం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా లెఫ్ట్ మెయిన్ వ్యాధితో పాటు ట్రిపుల్ వెసెల్ డిసీజ్ (టీవిడ ) ఉన్నప్పుడు పరిస్థితి మరింత క్లిష్టంగా మారి అత్యవసర వైద్య జోక్యం అవసరమవుతుంది.ఇలాంటి అధిక ప్రమాద స్థితిలో ఉన్న వనపర్తి జిల్లాకు చెందిన 61 ఏళ్ల ఎస్. కృష్ణప్రసాద్‌కు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా అరుదైన బీటింగ్ హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స నిర్వహించారు. గత ఆరు నెలలుగా ఛాతీ ఎడమవైపున నొప్పితో బాధపడుతున్న రోగికి నిర్వహించిన పరీక్షల్లో లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెసెల్ డిసీజ్, టైప్-2 మధుమేహం ఉన్నట్లు గుర్తించారు. గుండె ప్రధాన ధమని సహా పలు రక్తనాళాల్లో తీవ్రమైన అడ్డంకులు ఉన్నట్లు తేలడంతో వెంటనే బైపాస్ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ణయించారు.

అత్యాధునిక గుండె శస్త్రచికిత్స యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ ఒ వాస్క్యులర్ సర్జన్ డా. వెంగల్ రెడ్డి ఎస్. ఆధ్వర్యంలో రోగికి ఆఫ్-పంప్ కొరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (ఒపకాబ్ ఐ3) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.

శస్త్రచికిత్స ముఖ్యాంశాలు

గుండెను ఆపకుండా మూడు బైపాస్ గ్రాఫ్టులు విజయవంతంగా అమర్చడం హార్ట్-లంగ్ మెషిన్ ఉపయోగించకుండా బీటింగ్ హార్ట్‌పై శస్త్రచికిత్స నిర్వహించడం లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ, ట్రిపుల్ వెసెల్ డిసీజ్ వంటి క్లిష్ట సమస్యలను సమర్థంగా నిర్వహించడం వ్యాధిగ్రస్త రైట్ కొరోనరీ ఆర్టరీ భాగానికి ఎండార్టరెక్టమీ నిర్వహించడం అత్యంత ప్రమాదకర గుండె సమస్యను విజయవంతంగా అధిగమించడం శస్త్రచికిత్స ఎటువంటి ప్రధాన అంతర్గత సమస్యలు లేకుండా విజయవంతంగా పూర్తయింది శస్త్రచికిత్స అనంతర సంరక్షణ శస్త్రచికిత్స అనంతరం రోగికి కార్డియాక్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందించారు. వెంటిలేటర్ సపోర్ట్, ఆక్సిజన్ థెరపీ, యాంటీబ యాటిక్స్, గుండె మందులు మధుమేహ నియంత్రణ, ఫిజియోథెరపీ తదితర సమగ్ర వైద్య సేవలతో రోగి క్రమంగా కోలుకున్నాడు.

విజయవంతమైన ఫలితం

అరుదైన హై-రిస్క్ బీటింగ్ హార్ట్ ట్రిపుల్ బైపాస్ విజయవంతం గుండెకు రక్త సరఫరా సాధారణ స్థితికి చేరడం మొదటి రోజే వెంటిలేటర్ నుంచి తొలగించడం ఎటువంటి ప్రధాన శస్త్రచికిత్సానంతర గుండె సమస్యలు లేకపోవడం రోగి స్వయంగా నడిచే స్థితికి చేరుకోవడం స్థిర ఆరోగ్య పరిస్థితితో డిశ్చార్జ్ చేయడం

వైద్యుల అభిప్రాయాలు

లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెసెల్ డిసీజ్ ఉన్న రోగులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉంటారు. గుండెను ఆపకుండా బీటింగ్ హార్ట్‌పై బైపాస్ శస్త్రచికిత్స చేయడం అత్యున్నత నైపుణ్యం అవసరమైన ప్రక్రియ. సరైన సమయంలో శస్త్రచికిత్స చేయడం వల్లే ఈ రోగికి అద్భుతమైన ఫలితం సాధ్యమైంది.డా. వెంగల్ రెడ్డి ఎస్., కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్ వాస్క్యులర్ సర్జన్, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ శస్త్రచికిత్స అనంతరం నిరంతర సీటీ ఐ టీ పర్యవేక్షణ, హీమోడైనమిక్ మానిటరింగ్, శ్వాసకోశ సహాయక చికిత్సలు, బహుళ విభాగాల సమన్వయ వైద్యం రోగి త్వరగా కోలుకోవడంలో కీలకపాత్ర పోషించాయి.

డా. కలాధర్ ఎస్., సీనియర్ కన్సల్టెంట్ ఒ హెచ్‌ఓడీ, క్రిటికల్ కేర్ మెడిసిన్, , యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ వ్యాధి గుండె సంబంధిత వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైనది. ముందస్తు నిర్ధారణ, సరైన పరీక్షలు, సకాలంలో బైపాస్ శస్త్రచికిత్స చేయడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనునివారించవచ్చు.డా. వెంకట్ రెడ్డి బి., కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, , యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ ఈ కేసు ప్రాధాన్యత రోగికి లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్‌తో పాటు ట్రిపుల్ వెసెల్ డిసీజ్ ఉండటం అత్యంత ప్రమాదకర పరిస్థితిలో అరుదైన బీటింగ్ హార్ట్ ట్రిపుల్ బైపాస్ విజయవంతంగా నిర్వహించడం ఒకే శస్త్రచికిత్సలో మూడు బైపాస్ గ్రాఫ్టులు పూర్తి చేయడం కొరోనరీ ఎండార్టరెక్టమీ కారణంగా శస్త్రచికిత్స మరింత క్లిష్టంగా మారడం ఆధునిక గుండె శస్త్రచికిత్సల ప్రభావాన్ని చాటిచెప్పడం

బహుళ వైద్య విభాగాల సమన్వయ సేవల ప్రాముఖ్యతను నిరూపించడం

మలక్ పేట్ యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన ఈ క్లిష్టమైన లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ కేసులో అరుదైన బీటింగ్ హార్ట్ ట్రిపుల్ బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం యశోదా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక గుండె వైద్య సేవలకు నిదర్శనమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీలో తీవ్రమైన అడ్డంకి ఉన్న రోగులు అత్యంత ప్రమాద స్థితిలో ఉంటారని తెలిపారు. ఇలాంటి కేసుల్లో వేగవంతమైన నిర్ధారణ, ఖచ్చితమైన శస్త్రచికిత్స ప్రణాళిక, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, నిపుణుల సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అత్యాధునిక కార్డియాక్ ఆపరేషన్ థియేటర్లు, ప్రత్యేక కార్డియాక్ ఐసీయూలు, ఆధునిక ఇమేజింగ్ సాంకేతికత, అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు, కార్డియాక్ సర్జన్లు, క్రిటికల్ కేర్ నిపుణుల సమన్వయంతో అత్యంత క్లిష్ట గుండె వ్యాధులకు కూడా విజయవంతమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రపంచస్థాయి వైద్య ప్రమాణాలతో, రోగి-కేంద్రిత వైద్య సేవలతో అత్యుత్తమ ఫలితాలు సాధించడం యశోదా ఆసుపత్రుల లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

# మొన్న పానీపూరి.. నిన్న బల్లి.. నేడు పల్లీల్లో పురుగు..!

- జిల్లాలో ఆహార భద్రతపై ప్రశ్నలు.. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడ..?

**తంగళ్లపల్లి, ప్రజావాణి జూలై 02** రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరుసగా వెలుగులోకి వస్తున్న ఆహార భద్రతకు సంబంధించిన ఘటనలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల పానీపూరి తిని పలువురు చిన్నారులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన ఘటన మరువకముందే, సిరిసిల్ల పట్టణంలోని ఓ బొంది కారంలో బల్లి కనిపించడం కలకలం రేపింది. తాజాగా తంగళ్లపల్లి మండలంలోని జై శ్రీరామ్ వైన్స్ పర్మిట్ రూమ్లో విక్రయించిన పల్లీల్లో పురుగు కనిపించడం మరోసారి అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.పర్మిట్ రూమ్‌లో పల్లీలు కొనుగోలు చేసిన ఓ కస్టమర్ వాటిని తింటుండగా పురుగు కనిపించడంతో ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యాడు. దీంతో అక్కడే ఉన్న ఇతర కస్టమర్లతో కలిసి యజమానులను నిలదీశారు. ఈ ఘటనతో



పర్మిట్ రూమ్‌లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.జిల్లాలో వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు సమర్థవంతంగా తనిఖీలు నిర్వహించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

ప్రజల డిమాండ్ ఇదే..

ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "తనిఖీలు ఎక్కడ..? బాధ్యులపై చర్యలు ఎక్కడ..?" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై జిల్లాలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, వైన్స్ పర్మిట్ రూములు తదితర చోట్ల విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కోదాడలో నకిలీ విత్తనాలు...?

- తొమ్మిది రోజులైనా మొలకెత్తని వరి విత్తనాలు..!
- ఓ ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకుల నిర్వాకానికి ఐ నష్టపోతున్న రైతులు...?
- పట్టించుకోని అధికారులు..

**మన ప్రజావాణి (నెట్వర్కింగ్ విభాగం)** అసలే.. ఎలినో ప్రభావం అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ప్రత్యేక వాతావరణ పరిస్థితులను గమనిస్తూ రైతులను నష్ట పోకుండా చర్యలు తీసుకుంటూ ప్రణాళికలు తయారు చేస్తున్న నేపథ్యంలో రైతుల అవసరాలను అవకాశాలను అదునుగా తీసుకోని కొందరు వ్యాపారులు విత్తనాల ఏజెంట్లు డీలర్లు నిలువు దోపిడీకి పాల్పడుతూ రైతులను మోసగిస్తున్నట్లు ప్రతి ఏడాది తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడో ఒకచోట వెలుగు చూస్తూనే ఉంది. మన ప్రజావాణి ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఓ పెర్టిలైజర్స్ షాపు నిర్వాహకులు ఇటీవల అమ్మకాలు చేసిన వరి విత్తనాలు నకిలీగా ఉన్నావని అందువల్ల తొమ్మిది రోజులు గడుస్తున్నప్పటికీ మొలకెత్తక పోవడంతో కొనుగోలు చేసిన రైతులు గురువారం మధ్యాహ్నం షాపు నిర్వాహకులను కంపెనీ ఏజెంట్లను రైతులు నిలదీసి ప్రశ్నించారు. దీంతో స్పందించిన కంపెనీ ఏజెంటు డీలర్ లు




మరో నాలుగు రోజులు గడవాలని గడిస్తే మొలకెత్తుతాయని సమాధానం ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 రోజులు సమయం వృధా అవుతుందని మొలకెత్తకపోగా మళ్ళీ విత్తనాలు చల్లాల్సి వస్తుందని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ షాపు ముందు నిర్వాహకులను నిలదీసినప్పటికీ సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించలేదని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు ముందు అనేక మార్గదర్శక సూత్రాలు రూపొందించి ఆయా జిల్లా వ్యవసాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ సూర్యాపేట జిల్లా కోదాడలో నకిలీ విత్తనాలు వెలుగు చూడటం ఇక్కడ పనిచేస్తున్న వ్యవసాయ అధికారుల పనితీరుపై పలు అనుమానాలు ఆరోపణలు




వినిపిస్తున్నాయి. గతంలో యూరియా అధిక ధరలకు కోదాడ మండలం తో పాటు పొరుగున ఉన్న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లికి బ్లాకులో అదనపు రేట్లు యూరియాను విక్రయించినట్లు అప్పట్లో రైతులు ప్రజా సంఘాలు ఆరోపించిన విషయం తెలిసిందే. వ్యవసాయ అధికారులు వ్యాపారులు డీలర్లు కుమ్మక్కై నకిలీ విత్తనాలు అంటగడుతూ నష్టపరుస్తున్నారంటూ రైతులు ఆగ్రహం అసహనం వ్యక్తం చేశారు.

మరికొన్ని సమగ్ర వివరాలతో పాటు వ్యవసాయ అధికారుల వివరణలు తోరేపటి కథనం...2లో వేచి చూడండి...!

# పలాస జంట పట్టణాల్లో నిబంధలకు బిన్నంగా మటన్ చికెన్ అమ్మకాలు?

- నాసిరకం మేకలు, కోళ్ల మాంసాలు అమ్మకాలు
- బహిరంగ ప్రదేశాల్లో మటన్ అమ్మకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..
- మేకలు కోళ్లు మాంసాలపై నిజాలను అధికారులు నిర్దారణ లేకుండా అమ్మకాలు జరుగుతున్నాయి.









**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస జంట పట్టణాల్లో మేక , కోళ్ల మాంసాలు అమ్మకాలు పై నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇక్కడ మేక మాంసాలు అమ్మకాలు చేస్తున్న వారు లాభార్జన ధ్యేయంగా బిజినెస్ సాగుతుంది. ఒడిసా నుంచి వ్యాధి లక్షణాలు ఉన్న మేకలను కొను గోలు చేసి ఇక్కడ బహిరంగ ప్రదేశంలో అమ్మకాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయం.కాశీబుగ్గ లో మేక మటన్ చికెన్ అమ్మకాలు చేస్తూ వారు నిబంధనలు పాటించక పోవడము వల్ల కొన్న వారు అనారోగాలు పాలవుతున్న పట్టించు కోవడం లేదు..అయితే పచ్చి మాంసాన్ని పరిశీలించినప్పుడు కొన్ని లక్షణాల ద్వారా అనుమానం వ్యక్తం చేయవచ్చు. మటన్ సాధారణంగా లేత నుంచి మధ్యస్థ ఎరుపు రంగులో ఉండగా, బీఫ్ ఎక్కువగా గాఢ ఎరుపు రంగులో కనిపించే అవకాశం ఉంటుంది. మటన్‌లోని కొవ్వు సాధారణంగా తెల్లగా, గట్టిగా ఉంటుంది. బీఫ్‌లో కొవ్వు కొన్నిసార్లు క్రీమ్ లేదా లేత పసుపు రంగులో కనిపించవచ్చు. అలాగే బీఫ్‌లో కండరాల తంతువులు పెద్దగా, మటన్‌లో సన్నగా ఉండే అవకాశం ఉంది. మాంసంలో ఎముకలు ఉంటే కూడా కొంతవరకు గుర్తించవచ్చు. మేక ఎముకలు చిన్నగా, పలుచగా ఉండగా, ఆవు ఎముకలు పెద్దగా, మందంగా ఉంటాయి. అయితే ఇవన్నీ సాధారణ లక్షణాలు మాత్రమే. జంతువు వయస్సు, మాంసం నిల్వ చేసిన విధానం వంటి కారణాల వల్ల ఈ లక్షణాల్లో మార్పులు ఉండవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎముకలు లేని మాంసాన్ని కేవలం కళ్లతో చూసి అది మటనా, బీఫా అని ఖచ్చితంగా నిర్ధారించడం సాధ్యం కాదు. వంద శాతం నిర్ధారణ కోసం ప్రయోగశాలలో డీఎన్ఏ లేదా ఇతర శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. వినియోగదారులు ఎల్లప్పుడూ లైసెన్స్ కలిగిన, నమ్మకమైన మాంసం విక్రేతల వద్ద నుంచే కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. కల్తీపై అనుమానం ఉంటే సంబంధిత ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేయడం మంచిదని సూచిస్తున్నారు."ఇప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో మటన్ అమ్మకాలు పై నిజాలను వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..

# చెత్త వర్గీకరణే స్వచ్ఛ గ్రామాలకు పునాది



**రాయపోల్ జూలై 02. (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం లోని గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎపీవో జనార్దన్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక చెత్త వర్గీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లోనే చెత్తను నాలుగు రకాలుగా వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీకి అందించాలని సూచించారు. వంటగది నుంచి వచ్చే ఆహార అవశేషాలు, కూరగాయలు, పండ్ల తొక్కలు, ఆకులు వంటి తడి చెత్తను ప్రత్యేకంగా ఉంచితే కంపోస్టు ఎరువుగా తయారు చేయవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులు, కాగితాలు, అట్ట పెట్టెలు, గాజు సీసాలు, లోహ వస్తువులు వంటి పొడి చెత్తను వేరు చేసి అందిస్తే వాటిని రీసైక్లింగ్‌కు పంపించే అవకాశం ఉంటుందన్నారు.వాడిన డైపర్లు, శానిటరీ న్యాప్‌కిన్లు, బ్యాండేజీలు, మెడికల్ వ్యర్థాలు వంటి శానిటరీ చెత్తను ప్రత్యేకంగా కట్టిప్యాక్ చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. అలాగే పాడైన బల్బులు, ట్యూబ్‌లైట్లు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, గడువు ముగిసిన మందులు వంటి ప్రత్యేక చెత్తను సాధారణ చెత్తలో కలపకుండా ప్రత్యేకంగా అప్పగించాలని తెలిపారు.చెత్తను వర్గీకరించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని, దోమలు, ఈగలు, దుర్వాసన తగ్గి అంటువ్యాధుల నివారణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం చెత్త వర్గీకరణను తప్పనిసరిగా పాటించి స్వచ్ఛ గ్రామ నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్య కృష్ణ, ఉపసర్పంచ్ వీరేశ్,వార్డు సభ్యులు కనుకయ్య, నర్సింలు, కల్యాణి, కొమురయ్య, మమత, మంజుల,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండెపల్లి మోడల్ స్కూల్‌లో పీజీటీ (గణిత) ఉపాధ్యాయ పోస్టు ఖాళీ

- జూలై 4లోగా దరఖాస్తులకు అవకాశం -- జూలై 6న డెమో క్లాస్




**తంగళ్లపల్లి ప్రజావాణి జులై 02** తంగళ్లపల్లి మండలం మండెపల్లి టీజీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో తాత్కాలిక ప్రాతిపదికన పీజీటీ (గణిత) ఉపాధ్యాయ పోస్టు భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మామిల్ల విఠల్ తెలిపారు.ఈ పోస్టుకు ఎం.ఎస్సీ (గణితం), బి.ఎడ్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోధించే సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు డెమో క్లాస్ నిర్వహించను న్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను జత చేసి జూలై 4లోగా దరఖాస్తు సమర్పించాలని సూచించారు. డెమో క్లాస్‌ను జూలై 6న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మరిన్ని వివరాల కోసం ప్రిన్సిపాల్ మామిల్ల విఠల్‌ను 99859 20001 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా వైరా పట్టణంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల నమూనా మ్యాపులు, పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ప్రపంచస్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌలిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. సామర్థ్యం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన విద్యా వాతావరణాన్ని ఈ గురుకులాలు అందిస్తాయని అన్నారు.నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వైరా తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మైనారిటీ యూత్ లీడర్ చోటు ఖాన్



**మన సమగ్ర ప్రజావాణి జూలై 02 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అందోల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జెల్ల భాగయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనారిటీ యూత్ లీడర్ చోటు ఖాన్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జెల్ల భాగయ్య సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండి దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణి అధికారులకు పీఆర్పీ ఇవ్వడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం దారుణం:

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 02** సింగరేణి సంస్థ ఆర్జీ-3 ప్రాంతంలో సీఎంఓ అధికారుల రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్న నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి వెలుగులు పంచే బొగ్గును ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్పీ (ప్రా-ప్రా)ను సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు, ఇప్పుడు వారి న్యాయమైన హక్కుల విషయంలో మౌనం వహించడం సిగ్గుచేటన్నారు.సింగరేణి లాభాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వాలు వాటాలు తీసుకోవడంలో ముందుంటాయని, అయితే అదే సంస్థ అభివృద్ధికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్పీ చెల్లించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గమైన వైఖరని మండిపడ్డారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల వారి మనోధైర్యం దెబ్బతింటోందని, అధికారులను నిరసనలకు దిగే పరిస్థితి తీసుకురావడం ప్రభుత్వాల వైఫల్యమని పేర్కొన్నారు. శ్రమించే ఉద్యోగులను గౌరవించని ప్రభుత్వానికి అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.సింగరేణి అధికారులు కోరుతున్నది ఎలాంటి ప్రత్యేక వరం కాదని, వారికి రావాల్సిన చట్టబద్ధమైన, న్యాయమైన హక్కేనని స్పష్టం చేశారు. వెంటనే అధికారులతో చర్చలు జరిపి పీఆర్పీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అధికారులకు న్యాయం జరిగేలా బీజేపీ తరఫున అన్ని విధాలా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి అధికారుల న్యాయమైన పోరాటానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చల్ల నారాయణరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాజీ మొలుమూరి శ్రీనివాస్, దంతుల సురేష్, ఎం.డి. జానీ, పరంకుష్, శ్రీనివాస్ చారి, ఆర్జీ-3 సీఎంఓ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి ఐలయ్య, సివిల్ డివిజన్‌కు చెందిన రాజేందర్ కుమార్, శ్రీహర్ష, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో విస్తృత ప్రత్యేక తనిఖీలు..

- గంజాయి స్వాధీనం, వాహనాల స్వాధీనం
- ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూలై 02:** వికారాబాద్ డీఎస్పీ పర్యవేక్షణలో రాత్రి వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్,బస్ స్టాండ్,నిర్మానుష్య ప్రాంతాలు,రాత్రి వేళల్లో తెరిచి ఉన్న దుకాణాలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడినాయి.ఈ తనిఖీలలో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, ఐదుగురు సబ్-ఇన్‌స్పెక్టర్లు,పోలీసు సిబ్బంది,క్విక్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు పాల్గొని పాపులన్ డివైస్ సహాయంతో అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా బస్ స్టాండ్ సమీపంలో సుమారు 15 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని,సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.అలాగే వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలను చూపించలేకపోయిన ఎనిమిది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని, మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు.ఈ ప్రత్యేక తనిఖీల ద్వారా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు,అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం,మాదకద్రవ్యాల రవాణా మరియు వినియోగాన్ని నియంత్రించడం,దొంగతనాలు, ఇతర నేరాలను నివారించడం,ప్రజలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరిగింది అని వికారాబాద్ డీఎస్పీ అంజయ్య తెలిపినారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు వికారాబాద్ సబ్ డివిజన్ పోలీసులు నిరంతరం కట్టుబడి పనిచేస్తున్నారని,ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని తెలిపినారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని డీఎస్పీ అంజయ్య తెలిపారు.

# మెయిన్ పైప్ లైన్ లీకేజ్ కారణంగా ఈరోజు అందోల్ మెదక్ పలు గ్రామాల్లో నీటి సరఫరా బంద్



**మన సమగ్ర ప్రజావాణి జూలై 02 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** పెద్దరెడ్డిపేటలోని 90 ఎం ఏల్ డి డబ్ల్యూటీపి నుండి రాయపహాడ్ 1200కే ఎల్ ఓ హెచ్ బి ఆర్ కు వెళ్లే 1100 ఏం ఏం డి ఐ ట్రంక్ మెయిన్ పైపులైన్‌లో లీకేజీ కారణంగా, ఈ రోజు (మెదక్ నియోజకవర్గం పరిధిలోని) పాపన్నపేట, మెదక్, హవేలీ ఘన్‌పూర్, రామాయంపేట, నిజాంపేట, శంకరంపేట-ఆర్ మరియు నర్సింగి, అలాగే (అందోల్ నియోజకవర్గం పరిధిలోని) అల్లాదుర్గ్ మరియు టేక్మల్ మండలాలకు నీటి సరఫరా నిలిపివేయబడుతుంది..కావున, ఆయా మండలాల గ్రామ పంచాయతీ సర్పంచులు మరియు కార్యదర్శులు ఈ రోజుకు స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని కోరడమైనది.

# ప్రీ-ప్రైమరీ పాఠశాలలకు ఆమోదం సిబ్బందికి నియామక ఉత్తర్వుల పంపిణీ

● మండల విద్యాధికారి మంథని హేమలత



**జమ్మికుంట జులై 02 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల విద్యాధికారి మంథని హేమలత మాట్లాడుతూ మండలంలోని మాచినపల్లి మోతులగూడెం కోరపల్లి నాగంపేట గ్రామాల్లో ప్రీ-ప్రైమరీ పాఠశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహించనున్న ఇన్‌స్ట్రక్టర్లు ఆయాలకు నియామక ఉత్తర్వుల ప్రతులను అందజేశారుఇన్‌స్ట్రక్టర్లుగా బి. అనూష, టి. సౌమ్య, పి. తిరుమల ఎస్. శైలజలకు ఆయాలుగా యు. సప్న, ఆర్. రచన బి. రజిత పి. కావ్యలకు ఆర్డర్ కాపీలను అందజేశారుఈ సందర్భంగా మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ ప్రీ-ప్రైమరీ స్థాయిలో చిన్నారులకు నాణ్యమైన విద్య అందించడంలో ఇన్‌స్ట్రక్టర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు గ్రామాల్లోని విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆటలు పాటలు కథలు సృజనాత్మక కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించాలని సూచించార ుపిల్లల మానసిక శారీరక వికాసానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ ఆనందదాయక విద్యను అందించాలని ఆమె కోరారు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన విద్యా విధానాల లక్ష్యాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది నియమితులైన ఇన్‌స్ట్రక్టర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై బెజ్జంకి పోలీసుల ఉక్కుపాదం

● తోటపల్లి వద్ద బడా దోస్త్ వాహనం స్వాధీనం...ఇద్దరిపై కేసు నమోదు




**బెజ్జంకి, జూలై 2 (ప్రజావాణి)** అక్రమ ఇసుక రవాణాపై బెజ్జంకి పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోనీ తోటపల్లి గ్రామ బస్ స్టేజ్ సమీపంలోని స్టేజ్ రహదారిపై గురువారం సాయంత్రం నిర్వహించిన వాహన తనిఖీల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నఅశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం (టిఎస్ 12యుడి 6671)ను స్వాధీనంచేసుకున్నారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, రేణికుంట వైపు నుంచి సిద్దిపేట వైపు వస్తున్న వాహనాన్ని అనుమానాస్పదంగా ఆపి తనిఖీ చేయగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.వాహన డ్రైవర్ బెజ్జంకి మండలం ముత్తన్నపేట గ్రామానికి చెందిన కనగండ్ల రంజిత్ (29) కాగా, వాహన యజమాని చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కూర అనిల్ కుమార్ (59)గా గుర్తించారు.ప్రాథమిక విచారణలో రేణికుంట గ్రామ పరిధిలోని మొయతుమ్మెద వాగు నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వి రవాణా చేస్తున్నట్లు తేలిందని పోలీసులు తెలిపారు. దీంతో ఇసుకతో కూడిన వాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిందితులపై బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

# కళాశాలల బంద్ విజయవంతం

● గాదగోని మహేష్ గౌడ్ బీసీ నాయకులు




**ప్రజావాణి మిర్యాలగూడ జులై 2**తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కళాశాలలు సంస్థల బంద్ విజయవంతమైంది. నల్గొండ జిల్లాలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు గాదగోని మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో విజయవంతంగా బంద్ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.ఫీజ్ రీఎంబర్స్మెంట్ స్కాలర్‌షిప్స్ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజ్ రీఎంబర్స్మెంట్‌ను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి.విద్యా హక్కు చట్టం: రాష్ట్రంలో విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకురావాలి.కార్పొరేట్ దోపిడీకి అడ్డుకట్టప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో ఇష్టారాజ్యంగా పెంచేసిన ఫీజులను నియంత్రించాలి, ఫీజుల దోపిడీని వెంటనే అరికట్టాలి.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యావ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అక్రమ విద్యుత్ తీగలు అమర్చడం నేరం

● ప్రాణ నష్టం కలిగిస్తే కఠిన చర్యలు ● పట్టణ ఎస్ఐ గోపతి నరేష్



**లి మన ప్రజావాణి మందమర్రి:- జూలై 2**పంట పొలాల చుట్టూ అక్రమ విద్యుత్ తీగలు అమర్చడం నేరమని, ప్రాణ నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.? పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో కొంతమంది రైతులు తమ పంటలను కోతులు, అడవి పందులు, నీలిగాళ్లు తదితర అడవి జంతువుల నుండి రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో పంట పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ (కరెంట్) తీగలను ఏర్పాటు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి అనాలోచిత, చట్టవ్యతిరేక పనులు మానవ ప్రాణాలకు ఎంతో ప్రమాదకరంగా మారుతున్నాయని, పొరపాటున ఆ విద్యుత్ తీగలను తాకిన అమాయక ప్రజలు, పశువుల కాపరులు, పొలం పనులకు వెళ్లే కూలీలు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అడవి జంతువుల నివారణ కోసం విద్యుత్ లైన్ల నుండి నేరుగా అక్రమంగా కరెంట్ కనెక్షన్లు పెట్టడం చట్టప్రకారం నేరమని స్పష్టం చేశారు. అక్రమ కరెంట్ తీగల వల్ల ఎవరికైనా ప్రాణనష్టం సంభవిస్తే, సదరు భూ యజమానిపై, కనెక్షన్ పెట్టిన వ్యక్తిపై నేరపూరిత మానవహత్య కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా పొలాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమ కనెక్షన్లు గుర్తిస్తే విద్యుత్ చట్టాల ప్రకారం భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని సూచించారు. జంతువుల నుండి పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం అనుమతించిన తక్కువ వోల్టేజి గల సోలార్ ఫెన్సింగ్, నైలాన్ నెట్లు, ఇతర సురక్షితమైన పద్ధతులను పాటించాలి గానీ, నేరుగా విద్యుత్ తీగలను పెట్టకూడదని వివరించారు.ప్రాణం అనేది ఎంతో విలువైనదని, కేవలం పంటను కాపాడుకోవడం కోసం తోటి మానవుల ప్రాణాలను ప్రమాదంలో పడవేయవద్దని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ?ఇలాంటి అక్రమ విద్యుత్ కనెక్షన్ల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పట్టణ పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 కి సమాచారం అందించాల్సిందిగా సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ముదిగొండ మండలం పెద్దమండవలో ఇసుక దందా జోరు..!

■ కొందరు అధికార పార్టీ పేరు చెప్పుకుని అక్రమ రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు...!
■ అధికారులను, కొందరి నాయకులను టార్గెట్ గా బలి చేస్తు ఇసుక దందా చేస్తున్న మాట నిజమేనా...!
■ మండలంలో హాట్‌టాపిక్‌గా మారిన వ్యవహారం...!








**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూలై 2**ఖమ్మం జిల్లాముదిగొండ మండలం పరిధిలోని పెద్దమండవ గ్రామంలో అక్రమ ఇసుక రవాణా వ్యవహారం ఇప్పుడు మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది. గ్రామంలో కొందరు వ్యక్తులు అధికార పార్టీ పేరును, నాయకుల పేర్లు అడ్డంగా పెట్టుకుని ఇసుక దందా నడుపుతున్నారన్న ఆరోపణలు గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి. దీంతో గ్రామంలో రాజకీయంగా, సామాజికంగా ఈ వ్యవహారం తీవ్ర చర్చకు దారి తీసింది. కొందరు పార్టీ పేరు చెప్పుకుంటూ ఇసుక దందా చేయటం వల్ల ఇటు గ్రామానికే కాదు ఇటు రాజకీయ నాయకులకు, అటు ప్రభుత్వానికీ చెడ్డపేరు వస్తోందిని గ్రామస్తులు అరోపిస్తున్నారు. పైగా అక్రమ ఇసుక రవాణాపై ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ, రాజకీయ నాయకులు, అధికారులను కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా పెద్దమండవలో ఇసుక అక్రమాలపై చర్చ ముదురుతోంది. అసలు ఈ దందా వెనుక ఉన్నది ఎవరు..! ఎవరెవరి అండతో ఈ అక్రమాలు సాగుతున్నాయి..! అనే అనుమానాలు గ్రామంలో వ్యక్తమవుతున్నాయి. గ్రామ ప్రయోజనాలను పక్కనపెట్టి, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, పెద్దమండవలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై దృష్టి సారించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక దందా వెనుక ఉన్న వారెవరైనా సరే బయటకు తీసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామానికి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు అంటున్నారు.

# 4 ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ...!

● జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి 4 ఎకరాల వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 2,98,513 మంది రైతులకు 255.75 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలిపారు.లి నియోజకవర్గాల వారీగా రైతు భరోసా జమ వివరాలు వెల్లడించారు.ఖమ్మం నియోజకవర్గంలో 16,197 మంది రైతులకు రూ.14.69 కోట్లు,పాలేరు నియోజక వర్గంలో 71,029 మంది రైతులకు రూ.58.08 కోట్లు, సత్తుపల్లి నియోజక వర్గంలో 74,682 మంది రైతులకు రూ.62.19 కోట్లు,లి మధిర నియోజకవర్గంలో 78,832 మంది రైతులకు రూ.66.28 కోట్లు, వైరా నియోజకవర్గంలో 56,673 మంది రైతులకు రూ.53.78 కోట్లు, ఇల్లందు నియోజక వర్గంలోని కామేపల్లి మండలంలోని 1,100 మంది రైతులకు రూ.73 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు.రైతు భరోసా పథకం ద్వారా సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన పెట్టుబడి సకాలంలో అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.లి రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా మొత్తాన్ని నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ప్రయోజనం అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు.

# కల్యాణలక్ష్మి పథకం కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం

● తులం బంగారం హామీ ఏమైంది ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి







**జమ్మికుంట జులై 02 (ప్రజావాణి)**హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ మండలం హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే మహోన్నత సంకల్పంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకం తెలంగాణలో వేలాది కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. అదే విధంగా కేసీఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్ రైతుబంధు రైతుబీమా వంటి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శప్రాయమైన సంక్షేమ పాలన అందించిందనిపేర్కొన్నారు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను మాత్రం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రతి కల్యాణలక్ష్మి లబ్ధిదారుకు చెక్కుతో పాటు తులం బంగారం అందిస్తామని ఘనంగా ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలను నమ్మించి ఓట్లు పొందడం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను గాలికొదిలేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మండిపడ్డారురాష్ట్ర రైతాంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతతో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి నిరీక్షిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారుప్రజలకు ఇచ్చిన ప్రతి ఎన్నికల హామీని తక్షణమే అమలు చేయాలని, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ప్రకటించిన తులం బంగారాన్ని వెంటనే అందించాలని, రైతులకు యూరియా కొరత లేకుండా చూడడంతో పాటు రైతాంగ సమస్యల పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు టవల్స్ పంపిణీ

● హుజురాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ గంగిశెట్టి జగదీశ్వర్ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ద్వారా







**జమ్మికుంట జులై 02 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమంలో ఉన్న 35 మంది దివ్యాంగ విద్యార్థులకు 35బెడ్ షీట్స్ 35 టవల్స్ ను స్వీట్స్ పళ్ళను వితరణ చేశారుఈ సందర్భంగా గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ మా అమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మధుర అమ్మ ట్రస్ట్ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు బెడ్ షీట్స్, టవల్స్, పళ్ళు,స్వీట్స్ పంపిణీ చేసి నందులకు ఎంతో ఆనందంగా ఉందని, మా అమ్మ మధుర అమ్మ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని దివ్యాంగ పిల్లలు భగవంతునితో సమానమని మునుముందు ఈ ఆశ్రమానికి ఇంకా అనేక రకాలుగా సహాయం అందిస్తానని గంగిశెట్టి జగదీశ్వర్ అన్నారుఈ కార్యక్రమానికి హాజరైన గంగిశెట్టి జగదీశ్వర్ ప్రాణ మిత్రులు రిటైర్డ్ టీచర్ ఇనుగాల ప్రసాద్ మాట్లాడుతూ గంగిశెట్టి మధుర అమ్మ ట్రస్టు ద్వారా నా మిత్రుడు జగదీశ్వర్ ఎంతోమందికి చేయూత ఇస్తున్నారని ఈరోజు దివ్యాంగులకు ఇట్లాంటి వితరణ చేసినందుకు ఆనందంగా ఉందని,నా వంతు సహకారం కూడా దివ్యాంగ పిల్లలకు తప్పనిసరిగా అందిస్తానని ఆయన అన్నారుఇలాంటి సహకారం అందించినందుకు గంగిశెట్టి జగదీశ్వర్ కి ఇనుగాల ప్రసాద్ కి,గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ వారందరికీ మా పేరెంట్స్ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.

# సింగరేణి అధికారుల డిమాండ్లను పరిష్కరించకుంటే పోరాటం మరింత ఉధృతం

**మన ప్రజావాణి, మందమర్రి:- జులై 2** సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటం మరింత ఉధృతంగా కొనసాగిస్తామని సింగరేణి అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్ తెలిపారు. సింగరేణి అధికారుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారుల సంఘం ఇచ్చిన నిరసన కార్యక్రమం పిలుపు మేరకు ఏరియా అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగవ రోజుకు చేరుకోగా, నేటి దీక్షలో పలువురు అధికారుల తోపాటు మహిళ అధికారులు సైతం పాల్గొని, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్ మాట్లాడుతూ, సింగరేణి అధికారుల ప్రధానమైన డిమాండ్లైన రెండు సంవత్సరాల పిఆర్పి చెల్లింపులో జాప్యం ,పే అప్గ్రేషన్,ఫ్రీ ఎలక్ట్రిసిటీ, ఫీ రియింబర్స్మెంట్ ,అధికారుల పదోన్నతులు, బదిలీ లో పారదర్శకత తోపాటు సింగరేణికి రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాల్సిందిగా కోరారు.సింగరేణి అధికారులు సింగరేణిని తమ సొంత సంస్థగా భావించి, సమయాభావం లేకుండా సింగరేణి అభివృద్ధికి తోడ్పడే అధికారులకు నేడు నిరసనలకు చేసే విధంగా పరిస్థితులు రావడం చాలా బాధాకరమని తెలియజేశారు. సింగరేణిలోని 2500 మంది అధికారులు శాంతియుతంగా





ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, గత నెల రోజుల నుంచి ఈ నిరసన కార్యక్రమాలు జరుగుతున్న యాజమాన్యంలో గాని, ప్రభుత్వంలో గాని ఎలాంటి చలనం లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి ఇంకా ముందుకు ఇలానే కొనసాగితే సింగరేణి మనుగడకే ప్రమాదకరమని తెలిపారు. వెంటనే సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం తమ డిమాండ్ల పై సరియైన నిర్ణయం తీసుకొని ,పిఆర్పీ వెంటనే చెల్లించేలా పే అప్గ్రేడియేషన్ వెంటనే అమలుపరిచేలా చూడాలని కోరారు. అదేవిధంగా డిమాండ్ల పరిష్కారంలో జాప్యం జరిగినచో ఈ నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని , సమ్మెకు సైతం వెనుకాడే లేదని స్పష్టం చేశారు. నేటి రిలే దీక్షలో అధికారుల సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు నాగవర్ధన్, జాయింట్ కార్యదర్శి ఆర్ నరేష్, నాయకులు సిహెచ్ రమేష్, సిన్హా, కార్తీక్, కే సత్య గౌడ్, ఎం రామకృష్ణ, కే కిరణ్ కుమార్, కే భార్గవ్, మహిళా అధికారులు డాక్టర్ శ్రీజ, డాక్టర్ గౌతమీ లు పాల్గొనగా, అధికారులు చేస్తున్న పోరాటానికి సీనియర్ అధికారుల సతీమణులు సఫియా ఖాదీర్, సునీత సంతోష్, మాధవి మురళి లు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు పాల్గొన్నారు.

# ఐటిఐ లో అడ్మిషన్ కొరకు దరఖాస్తుల గడువు పొడిగింపు




**మన ప్రజావాణి, మందమర్రి:- జులై 2** 2026 సంవత్సరానికి గాను ఐటిఐ మొదటి విడత అన్ లైన్ అడ్మిషన్లకు దరఖాస్తు గడువును ప్రభుత్వం జూలై 10 వరకు పొడిగించినట్లు పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ దేవానంద్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు https://ititelangana.gov.in ద్వారా అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కాసీపేట 2 గనిని సందర్శించిన ఏరియా జిఎం రాధాకృష్ణ

**మన ప్రజావాణి, మందమర్రి:- జూలై 2** :ఏరియాలోని కాసీపేట 2 గనిని గురువారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గని అండర్ గ్రౌండ్ కు స్వయంగా వెళ్లి, కార్మికులు పనిచేసే ఫని ప్రదేశాలను, అక్కడ ఏర్పాటు చేసిన భద్రత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం తోపాటు బొగ్గు నాణ్యతకు సైతం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యసాధన ఎంత ముఖ్యమో, ప్రతి ఒక్క ఉద్యోగి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించడం సైతం అంతే ముఖ్యమని తెలిపారు. ప్రమాద రహితంగా విధులు నిర్వహించాలని, రక్షణ చర్యల్లో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు, ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గని సర్వేయర్ తిరుపతి, ఉన్నతాధికారులు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# అధిక సాంద్రత సాగుతో రైతులకు అధిక దిగుబడి

- చెన్నూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్

**మన ప్రజావాణి, మందమర్రి రూరల్:- జులై 2** రైతులు అధిక సాంద్రత పత్తి సాగు వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి, అధిక దిగుబడి సాధించే అవకాశాలు ఉన్నాయని చెన్నూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ పరిధిలోని కపాస్ క్రాంతి - పత్తి ఉత్పాదకత మిషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అధిక సాంద్రత సాగు, క్లోజర్ స్పేసింగ్, సమగ్ర పంట యాజమాన్య విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బానోతు ప్రసాద్ మాట్లాడుతూ, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను పాటించడం వల్ల ఎరువులు, నీటి వినియోగం, కలుపు నివారణ, చీడపీడల సమగ్ర నివారణ వంటి అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని సూచించారు. రైతులు పంపిణీ చేసిన విత్తనాలను సకాలంలో విత్తి, శాఖ సూచించిన సిఫార్సులను పాటించి, అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అనంతరం జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎన్ఎం)పథకం కింద వరి పంట క్లస్టర్ ప్రదర్శన లో భాగంగా 125 ఎకరాల సాగు కొరకు వంద శాతం రాయితీ పై కేఎన్ఎం -1638 అను వరి రకం విత్తనాలు రైతులకు పంపిణీ







చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, పంపిణీ చేసిన కేఎన్ఎం-1638 విత్తనాలను వేదజల్లే పద్ధతిలో సాగు చేయాలని సూచించారు. ఈ పద్ధతిలో సాగు చేయడం వల్ల నాట్ల ఖర్చు తగ్గడంతో పాటు కూలీల కొరత సమస్యను అధిగమించవచ్చునని, నీటి వినియోగం తగ్గి సాగు వ్యయం తగ్గుతుందని వివరించారు. రైతులు శాఖ సూచించిన సిఫార్సులను పాటిస్తూ, అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం రాజశేఖర్, ఎస్ కనకరాజు, సారంగపల్లి సర్పంచ్ బచ్చలి రాములు, శంకర్ పల్లి సర్పంచ్ పెరుమాండ్ల వెంకటేశ్, ఆదిల్ పేట్ సర్పంచ్ నెండుగురి పున్నం, ఉపసర్పంచ్ రాజు, కృషి సఖి లు, రైతులు రాజయ్య, కమలమనోహర్ రావు, రాయమల్లు లు పాల్గొన్నారు.

# సుల్తాన్ పూర్ పేదల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించండి



**సంగారెడ్డి ప్రతినిధి ప్రజావాణి జూలై :02** పేదల గుడిసెలు కులుస్తున్న మున్సిపల్, రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ లో సూపరింటెండ్ శంబు రెడ్డి గారికి వినతి పత్రం.అమిన్ పూర్ మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో 1990 లో 381 సర్వే నంబర్ లో ఇండ్ల పట్టాలు పేదలకు పొజిషన్ చూపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు సుల్తాన్ పూర్ ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ లో సూపరింటెండ్ శంబు రెడ్డి గారికి వినతి పత్రం.లి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల పట్టాల స్థానంలో వెంటనే పొజిషన్ చూపించాలని అన్నారు. పేదలు కట్టుకుంటున్న గుడిసెల పైన రెవెన్యూ మున్సిపల్ అధికారులు దౌర్జన్యం చేస్తున్నారని వాళ్ళ పైన తక్షణమే చర్యలు కలెక్టర్ గారు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ గ్రామం పేదలు యాదయ్య మావయ్య కిష్టయ్య అంజయ్య ప్రమీల పోచమ్మ యశోద తదితరులు పాల్గొన్నారు

# దళితులపై కుట్ర తగదు...

- కల్వకుంట్ల కవిత అరెస్ట్ బొల్లారం స్టేషన్ కు తరలింపు
- పెద్దకంచెలో భారీగా మోహరించిన పోలీసు బెటాలియన్

**మేడిపల్లి జులై 2 (మన ప్రజావాణి)** బోడుప్పల్లోని పెద్దకంచెలో గురువారం తెలంగాణరక్షణసేన ఆధ్వర్యంలో భూపోరాట సభను నిర్వహించేందుకు చెసిన ప్రయత్నాలను పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు,తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగి కాసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.వాస్తవానికి తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్ పార్టీ) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు భూపోరాట సభను ఉప్పల్ భగాయత్లో నిర్వహించాల్సిన సభకు అక్కడి పోలీసులు అనుమతి నిరాకరించడంతో సభావేదికను బోడుప్పల్లోని పెద్దకంచె భూముల్లో నిర్వవాంచడానికి చేసిన ప్రయత్నాలను కూడా మేడిపల్లి పోలీసులు అడ్డుకున్నారు.భూపోరాట సభను నిర్వహించడానికి ఏర్పాటు చేసిన టెంట్లకు పోలీసులు అనుమతి లేదంటూ వాటిని తొలగించారు.దీంతో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, మేడిపల్లి పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశాలు ఉండటంతో పోలీసు అధికారులు అదనపు బలగాలను రప్పించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.అయినా సభా స్థలానికి వచ్చిన టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత పెద్ద కంచెలోని బంగారు మైసమ్మ ఆలయం వెనుక భాగంలో అమ్మవారి ఫోటో,బొడ్రాయిని ఏర్పాటు






చేసి టెంకాయలు కొట్టి పూజలు నిర్వహిం చడం,పూజలు చేసిన ప్రాంతానికి తెలంగాణ భూపోరాట కాలనీగా నామకరణం కూడా చేశారు.విషయం తెలుసుకున్న పెద్దకంచె రైతులు బొడ్రాయిని, అమ్మవారి ఫోటోలను అక్కడి నుంచి తొలగించారు.సభా స్థలానికి వస్తున్న కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేసి అక్కడ నుంచి బొల్లారం పోలీస్ స్టేషన్కు పోలీస్ వాహనంలో తరలించారు.ఇదిలా ఉండగా టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భూపోరాటం పేరుతో బోడుప్పల్ దళితులకు చెందిన స్థలంలో అమ్మవారి ఫోటోను,బొడ్రాయిని పెట్టి పూజలు చేయడంపై దళితులు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశారు.సంఘటనా స్థలానికి బోడుప్పల్కుచెందిన అనేక మంది దళితులు తరలి వచ్చి కల్వకుంట్ల కవితకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నేత మీసాల యాదగిరి,చంటి శ్రీనివాస్,రాపోలు ఉపేందర్ మాట్లాడుతూ దళితుల భూములను ఆక్రమించు కునేందుకు ప్రయత్నస్తే తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.పెద్ద కంచె భూములను ప్రస్తుతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా దళిత కుటుంబాలకు ఎకరాకు ఆరువందల గజాలు చొప్పున ప్లాట్లు కేటాయించే ప్రక్రియ కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.తమ తాతల కాలం నుంచి సాగుచేసుకుంటూ వస్తున్న భూమిలో కవిత ఉద్యమ కారుల భూపోరాట సభను ఏర్పాటు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దళితుల భూములను ఆక్రమించుకునేందుకు వస్తే అక్కడనే బొంద పెడతామని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. భూపోరాట సభ కోసం వచ్చిన తెలంగాణ రక్షణ సేన శ్రేణులను అదుపులోకి తీసుకొని ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించారు. మేడిపల్లి సిఐ డి.జలంధర్ రెడ్డి నేతృత్వంలో పెద్దకంచె వద్ద భారీ ఎత్తు పోలీసులను మోహరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

# పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..

- జిల్లా పోలీసు కార్యాలయంసంగారెడ్డి జిల్లాపత్రిక ప్రకటన,
- జిల్లా స్థాయి స్టేక్‌హోల్డర్స్ తో కన్వర్జెన్స్ మీటింగ్ లో -- ర జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

**సంగారెడ్డి ప్రజావాణి జులై :02** తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డీజీపీ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణకు సమగ్ర సేవలు అందించడంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి స్టేక్‌హోల్డర్స్ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో బాధితులకు అన్ని రకాల సేవలను ఒకే వేదికపై అందించడంతో పాటు, బాధితులు మళ్లీ మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రీ-విక్టిమైజేషన్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే బాధితులకు అవసరమైన ట్రామా హీలింగ్, కౌన్సెలింగ్, పునరావాస సేవలు సమర్థవంతంగా అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. వివిధ శాఖలు నిర్వహిస్తున్న సేవలు పోక్సో, అత్యాచార కేసుల బాధితులకు మరింత సమర్థవంతంగా చేరేలా పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భరోసా సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్‌ను నియమించాల్సిన అవసరం, వైద్య పరీక్షల నివేదికల నాణ్యతను మెరుగుపరచడం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలను భరోసా సెంటర్‌లో నిర్వహించే ప్రతిపాదన, విక్టిమ్ కాంపెన్సేషన్ పెండింగ్ కేసుల పురోగతి, చదువు మధ్యలో మానేసిన బాధిత బాలికలకు ఎలాంటి వివక్ష లేకుండా తిరిగి పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. మాట్లాడుతూ, పోక్సో, అత్యాచార కేసుల్లో మహిళలు, చిన్నారుల రక్షణలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేస్తే బాధితులకు త్వరితగతిన న్యాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాస సేవలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల ప్రతినిధులు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించి, పోక్సో, అత్యాచార కేసుల బాధితులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు విలువైన సూచనలు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే బాధితులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో డి.ఎల్.ఎస్.ఏ సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) డా. లలిత కుమారి, వైద్య అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) చైర్మన్ రాజా రెడ్డి, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సూర్ రెడ్డి, సత్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) లలిత కుమారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) జ్యోతి, డీఎస్పీలు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ పి. దేవలక్ష్మి, భరోసా సెంటర్ సిబ్బంది, పోలీసు అధికారులు మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు




# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో పార్ట్‌టైం టీచర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి ప్రజావాణి జులై :02సంగారెడ్డి, జూలై 2:--** 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (TGSWREIS) సంగారెడ్డి జిల్లా పరిధిలోని 12 గురుకుల పాఠశాలలు/కళాశాలల్లో పార్ట్‌టైం టీచర్ల నియామకానికి అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి జి. కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని చిట్కుల్, ఇస్నాపూర్, ఆందోల్, రంజోల్, రాయికోడ్ బాలికల గురుకుల పాఠశాలలు, అంబేద్కర్ కళాశాల, హత్నూర, కొండాపూర్, నారాయణఖేడ్, నల్లవాగు, సింగూర్, న్యాల్కల్ బాలుర గురుకుల పాఠశాలల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు.జూనియర్ లెక్చరర్ (జీూ), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (PGT), ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (TGT), స్పెషల్ టీచర్ పోస్టులకు సంబంధిత నిబంధనల ప్రకారం నిర్దేశించిన విద్యార్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు జూలై 7, 2026 సాయంత్రం 4.00 గంటలలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.అభ్యర్థుల డెమో తరగతులు జూలై 8, 2026 ఉదయం 10.00 గంటలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయం, చిట్కుల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, అన్ని విద్యా ధ్రువపత్రాలు, అనుభవ ధ్రువపత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు ఇతర అవసరమైన పత్రాలతో హాజరుకావాలని సూచించారు.పార్ట్‌టైం ఉపాధ్యాయులకు నెలవారీ గౌరవ వేతనంగా జూనియర్ లెక్చరర్‌కు రూ.23,400, PGT/TGTలకు రూ.18,200, స్పెషల్ టీచర్లకు రూ.14,200 చెల్లించనున్నట్లు వెల్లడించారు.అన్ని నియామకాల విషయంలో సంస్థ నిర్ణయమే తుది నిర్ణయం అని, అవసరమైతే నియామక ప్రక్రియలో మార్పులు చేసే హక్కు సంస్థకు ఉంటుందని స్పష్టం చేశారు.

మరిన్ని వివరాల కోసం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయం, చిట్కుల్ ను నేరుగా గాని, ఫోన్ నెంబర్ 97045 50253 లోగాని సంప్రదించ వచ్చని జిల్లా సమన్వయ అధికారి సూచించారు

# గురుపూజ ఎందుకు చేయాలి? గురువు విశిష్టత, ఆరాధన వల్ల కలిగే అద్భుత ఫలితాలు!



జీవితంలో ఎవరికైనా గురువు అవసరం. అది విద్యార్థులకైనా, ఆధ్యాత్మిక సాధకులకైనా సరే! అందుకే మన సనాతన ధర్మం 'ఆచార్య దేవోభవ!' అంటూ తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుకే ఇచ్చింది. 'గురు బ్రహ్మ గురు విష్ణు గురుర్దేవో మహేశ్వరః' అంటూ త్రిమూర్తుల అంశయే గురువు అని నొక్కి వక్కాణించింది. వారంలో మిగిలిన ఆరు రోజుల ఎలా ఉన్నా గురువారం మాత్రం గురువును తప్పకుండా ఆరాధించాలని శాస్త్రం చెబుతోంది. ఈ కథనంలో అసలు గురువును ఎందుకు ఆరాధించాలి? గురువు ఆరాధనకు ఎందుక ంతటి విశిష్టత అనే విషయాలు తెలుసుకు ందాం.అజ్ఞాన తిమిరాన్ని తొలగించే వెలుగు గురువుభారతీయ సంస్కృతిలో 'గురువు' అనే పదానికి దైవంతో సమానమైన స్థానం ఉంది. జ్ఞానాన్ని ప్రసాదించి, అజ్ఞానమనే చీకటిని తొలగించి, జీవితానికి సరైన మార్గదర్శనం చేసేవారే గురువు. సంస్కృతంలో 'గు' అంటే అజ్ఞానం లేదా చీకటి, 'రు' అంటే దానిని తొలగించేవాడు అని అర్థం. శిష్యునిలోని అజ్ఞానాన్ని పోగొట్టేవాడే గురువు.త్రిమూర్తి స్వరూపం"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః" అనే శ్లోకం ప్రకారం, గురువు బ్రహ్మలా జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు విష్ణువులా రక్షిస్తాడు మహేశ్వరునిలా మనలోని అజ్ఞానాన్ని లయం చేస్తాడు.ప్రత్యక్ష దైవం

సామాన్య మానవులకు దైవం కనిపించడు. దైవ దర్శనం కావాలంటే ఎన్నో ఉపాసనలు చేయాలి. కఠినమైన తపస్సులు ఆచరించాలి. కానీ, రోజూ మనకు ప్రత్యక్షంగా కనిపించే దైవం గురువు. భగవంతుడిని చేరే మార్గాన్ని గురువే చూపిస్తాడు.గురువును ఎందుకు స్మరించాలి ?గురువు ఒక శిల్పి లాంటి వాడు. బండరాళ్లపై అందమైన శిల్పాలు చెక్కి వాటికి పూజార్హత కలిగించగల ప్రజ్ఞశాలి గురువు. ఓ మంచి గురువు మలచిన శిష్యులు సంస్కారవంతులై సమాజానికి ఉపయోగపడతారు. ఆ విధంగా సమాజసేవ చేస్తున్న గురువును ప్రతినిత్యం స్మరించుకోవడం మన కర్తవ్యం. ప్రత్యేకించి గురువుకు శ్రేష్టమైన గురువారం రోజు గురువును ప్రసన్నం చేసుకోవడానికి ఎలా పూజించాలో చూద్దాం.

గురువారం గురుపూజ ఎలా చేయాలి?

ఒక్కో కుటుంబంలో ఒక్కో గురువును ఆరాధించే సంప్రదాయం ఉంటుంది. ప్రతి గురువారం మీరు ఆరాధించే గురువును ప్రత్యేకంగా పూజించడం వలన నిత్య జీవితంలో ఎదుర్కొనే అనేక సమస్యలకు సులభమైన పరిష్కారం లభిస్తుంది.చదువులో విజయం కోసం "చదువది ఎంతకల్గిన రసజ్ఞత ఇంచుక చాలకున్న" అని భాస్కర శతక పద్యంలో వివరించినట్లుగా ఎన్ని చదువులు చదివినా, ఆ చదువుల సారం గ్రహించలేనప్పుడు ఆ చదువులు వ్యర్థం. గురువును పూజించడం వల్లనే చదువుల సారాన్ని గ్రహించగలిగే బుద్ధిబలం పెరుగుతుంది. అందుకోసం ప్రతి గురువారం గోవును పూజించడం, గోమాతకు గ్రాసం తినిపించడం మంచిది. ప్రతిరోజూ భగవద్గీత నుంచి ఒక్క శ్లోకాన్ని అయినా చదవడం మంచిది.వివాహంలో ఇబ్బందులా!జ్యోతిష్య శాస్త్రం ప్రకారం దేవ గురువు బృహస్పతి అనుగ్రహంతోనే జీవితంలో కళ్యాణ యోగం కలుగుతుంది. జాతకంలో గురువు అనుకూలత లేనప్పుడు ఇంటి గురువును గురువారం రోజు పూజించి, పూజామందిరంలో గురు యంత్రాన్ని స్థాపించాలి. గురువుకు ప్రీతికరమైన శెనగలు నానబెట్టి గోమాతకు తినిపించాలి. అలాగే పసుపు రంగు ప్రసాదాలు, వస్త్రాలు దానం చేయడం వలన గురువు అనుకూలత పెరిగి కళ్యాణ యోగం సిద్ధిస్తుంది.

ఆర్థిక బాధలుఆర్థిక సమస్యలు, ఋణబాధలతో సతమతమవుతున్న వారు గురువారం రోజు గురుచరిత్ర పారాయణ చేయడం, గురు దక్షిణామూర్తి స్తోత్రాలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రాలు పఠించడం వల్ల, పేదలకు అన్నదానం చేయడం వల్ల గురువు అనుకూలతతో ఆర్థిక సమస్యలు తొలగుతాయి.

విద్యాబుద్ధులు నేర్పించే గురువులను దైవంతో సమానంగా భావించి పూజించడం మన సంప్రదాయం. గురువు ఆవశ్యకత గ్రహించడం వల్లనే శ్రీరాముడు వశిష్టుని వద్ద, శ్రీకృష్ణుడు సాందీపుని వద్ద విద్య అభ్యసించారు. సాక్షాత్తు దైవ స్వరూపాలైన వారే గురువు వద్ద వినయంగా విద్య అభ్యసించి గురువు ఆవశ్యకతను లోకానికి తెలిపారు. అందుకే గురువును దైవం కన్నా మిన్న అని కూడా అన్నారు.గురువును గౌరవిద్దాం. గురువును పూజిద్దాం. శ్రీ గురుభ్యోనమముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత విది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# శ్రీకృష్ణుడికి ఒక్క నమస్కారం ఎంత విలువైందో తెలుసా? - రోజూ చేశారంటే ఎంతో ఫలం అంటున్న పండితులు!



దేవుడికి, గురువులకు, పెద్దలకు నమస్కారం చేస్తుంటాం. మనలో ఉన్న అహంకారాన్ని తగ్గింపజేసి, పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్ తెలిపారు. మన సంప్రదాయంలో నమస్కారానికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అవి ఎన్ని రకాలు? రోజూ శ్రీకృష్ణుడికి నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సంప్రదాయ గ్రంథాల ప్రకారం నమస్కారమునకు ఉన్న ప్రాధాన్యతను పరిశీలిస్తే, నమస్కారము అంటే 'నేను నీకంటే తక్కువ వాడిని, నేను నీకు దాసుడిని' అని అర్థం. మనలో ఉన్నటువంటి అహంకారాన్ని తగ్గింపచేసుకుని పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం. అందుకే ధర్మశాస్త్ర గ్రంథాలు ఏం చెబుతాయంటే, అనేక వేల అశ్వమేధ యాగాలు చేసిన తర్వాత అవభృథ స్నానం అని ఒక ప్రత్యేక స్నానమాచరిస్తారు. ఆ అవభృథ స్నానం అనేది కొన్ని కోట్ల జన్మల పాపాలన్నీ పటాపంచలు చేస్తుందట.

రోజూ శ్రీకృష్ణుడిని పూజిస్తే

అవభృథ స్నానం అనే ప్రత్యేక స్నానం ఎంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందో శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేస్తే అది అంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందని ప్రామాణిక గ్రంథాలన్నీ తెలియజేస్తున్నాయి. అందుకే, రోజూ తప్పకుండా శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేసుకుని మన కార్యక్రమాలను ప్రారంభించినట్లయితే అద్భుతమైన శుభ ఫలితాలను సిద్ధింపచేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త మాచిరాజు. గురువులు, పెద్దలు, ఎవరు కనిపించినా సరే నమస్కరించడం ద్వారా విప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

నమస్కారం ఎన్ని రకాలంటే?

నమస్కారం అనేది 'కాయికం, వాచికం, మానసికం' అని మూడు రకాలుగా ఉంటుంది. కాయికం అంటే శరీరంతో చేసే నమస్కారం అని అర్థం. వాచకం అంటే మాటతో చేసే నమస్కారం. ఇక మానసికం అంటే మనసులో ఎదుటివారికి నమస్కారం చెప్పుకోవడం. వీటిల్లో ఏ నమస్కారమైన ఉత్తమ ప్రయోజనాలను కలిగింపజేస్తుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు.మన సంప్రదాయ గ్రంథాల్లో 'కాయికం' అనే నమస్కారాన్ని మళ్లీ నాలుగు రకాలుగా చెప్పారు. అవేంటంటే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం, పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం.

ఏకాంగ నమస్కారం అంటే ఏమిటంటే, ఎవరైనా పెద్దలు కానీ, గురువులు కానీ కనిపించినప్పుడు కేవలం శిరస్సు వంచి నమస్కారం చేయడం. ఇది కూడా ఉత్తమ ఫలితాలను కలిగింపజేస్తుందంటున్నారు.

త్రయాంగ నమస్కారం అంటే ఏమిటనగా, పెద్దలు, గురువులు కనిపించినప్పుడు శిరస్సు వంచి రెండు చేతులు శిరస్సు మీద ఉంచి చేసే నమస్కారం. అయితే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం కంటే పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం అద్భుతమైన శుభఫలితాలను కలిగింపజేస్తాయని చెబుతున్నారు.పంచాంగ నమస్కారం విషయానికొస్తే, శిరస్సు, రెండు చేతులు, రెండు భుజాలు మోకాళ్ల మీద ఉంచి మోకాళ్ల మీద చేసే నమస్కారంను 'పంచాంగ నమస్కారం' అనే పేరుతో పిలుస్తారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మంచి ఫలితాలు?సాష్టాంగ నమస్కారం అంటే ఏమిటంటే, రెండు చేతులు, రెండు భుజాలు, శిరస్సు, గడ్డం, రెండు చెవులు వీటన్నింటిని కూడా నేల మీద ఉంచి మోకరిల్లి చేసే నమస్కారాన్ని "సాష్టాంగ నమస్కారం" అంటారు. అన్ని నమస్కారాల కంటే ఇది చాలా శక్తివంతమైనది, గొప్పదిగా చెబుతారు.

శరీరంలో ఉన్నటువంటి ఎనిమిది అవయవాలతో చేసే నమస్కారం అని అర్థం. పెద్ద పెద్ద గురువులకు, దైవానికి సాష్టాంగ నమస్కారం చేస్తే ఫలితం అనేది చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే, పురుషులు మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. స్త్రీలు ఈ నమస్కారం చేయరాదు. మహిళలు పంచాంగ నమస్కారం మాత్రమే చేయాలి.

ఎటువంటి నమస్కారం చేయటానికి వీలుకానీ పక్షంలో అంజలి బంధం చూపించాలని చెబుతున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. దేవాలయానికి వెళ్లినప్పుడు అక్కడ భగవంతుడే గొప్పవాడు. అందుకే, దేవాలయంలో పెద్ద పెద్ద గురువులు, పీఠాధిపతులు దేవాలయంలో కనిపించినప్పటికీ అక్కడ వారికి సాష్టాంగ నమస్కారం చేయకూడదు.దేవాలయం దాటి బయటకు వచ్చాకే వారికి సాష్టాంగ నమస్కారం చేయాలి. అటువంటప్పుడు దైవస్వరూప మైనవారు, పీఠాధిపతులు, గురువులు, యతులు దేవాలయంలో కనిపించినప్పుడు వాళ్లకి అంజలి బంధం చూపించాలి.

అంజలి బంధం అంటే ఏమిటంటే, అరచేతులను పూర్తిగా మూసి ఉంచకుండా కొద్దిగా ఓపెన్ చేసి ఉంటే దాన్ని అంజలి బంధం అంటారు. అలా అంజలి బంధంతో గురువులకు నమస్కార భావన చూపించినట్లయితే నీ పట్ల నేను దాసుడిగా ఉన్నాననే అర్థం వస్తుంది.

అలాగే, ఎప్పుడైనా సరే గురువుల పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు లేదా పెద్ద పెద్ద వారి పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు మన కుడి చేయి వారి కుడి పాదం మీద, ఎడమ చేయి ఎడమ పాదం మీద ఉండాలి. అలా ఉంచేటప్పుడు కూడా కుడి చేయి పైన ఉండాలి. ఎడమ చేయి కింద ఉండాలి. ఆవిధంగా చేతులను ఉంచి నమస్కారం చేసినట్లయితే దాని వల్ల గురువుల సంపూర్ణమైన అనుగ్రహం కలుగుతుంది. గురు బలాన్ని పెంపొందింపచేసుకోవచ్చంటున్నారు . ఇలా మీరూ నమస్కారంలో ఉన్న ప్రత్యేక విధివిధానాలు పాటిస్తూ నమస్కార భావనతో మెలగండి. అంతటా ఉన్నటువంటి భగవంతుడి అనుగ్రహానికి సులభంగా పాత్రులు అవ్వండి అని చెబుతున్నారు ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు

# నీలి మేఘమాలవో, నీలాల తారవో!



నీలి మేఘ మాలవో, నీలాల తారవో! నీ సోయగాలలో మదినీ దోచిపోదువో.. రాగాల తేలిపోదమే! జాగేల చాలునే! రావో యుగాల ప్రేయసీ నన్నాదరించవే!" అంటూ ఖాళీగా ఉన్నపుడు మనసులో పాడుతుంటారా? లేదంటే ఖాళీ ప్లేట్ పట్టుకుని వేళ్లతో సరిగమలు వాయిస్తుంటారా?అవేమీ కాదు! నేను మ్యూజిక్ లవర్ మాత్రమే! అంటారా? సరిగ్గా ఇలాంటి వాళ్ల కోసమే ఓ సరికొత్త ట్రెండ్ నడుస్తోందని మీకు తెలుసా ఆపాత మధురాలు మొదలుకుని ఇవాల్టి రొమాంటిక్ గీతాల వరకూ మనసుకి నచ్చిన పాటల్ని అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్. సమయం శనివారం సాయంత్రం. అక్కడికి మిమ్మల్ని ఎవరూ ఆహ్వానించరు! మీకు మీరుగా వెళ్లి ఆస్వాదించడమే! పదండి! జామింగ్ సెషన్స్ అంటే ఏమిటో చూద్దాం!వీకెండ్ అండే పార్టీలు, పబ్?లే అనుకుంటుంటారు చాలా మంది. కానీ, కొంత మందికే తెలిసిన ట్రెండ్ జామింగ్ సెషన్. కేవలం శనివారం సాయంత్రం ఓ చిన్నపాటి కెఫేలో కలుస్తారు. అందరూ కొత్తవాళ్లే! సంగీత విద్వాంసులెవరూ ఉండరు. మీకు నచ్చిన పాట, నచ్చిన రాగంలో పాడుకోవడమే కాదు! మీకు నచ్చిన మ్యూజిక్ పరికరాన్ని తీసుకుని స్వరాలు పలికించొచ్చు. అందరూ కొత్తవాళ్లే కావడంతో సిగ్గు పడాల్సిందేమీ లేదు. పైగా అక్కడికి వెళ్తే చాలు! మీ ఆనందం రెట్టింపవుతుందనడంలో గ్యారెంటీ ఖాయం.మహిళలూ - మీ జీవ గడియారం సరిగానే పనిచేస్తోందా?అక్కడకి వచ్చేవాళ్లంతా కొత్తవాళ్లే. కానీ, మైక్ ముందుకు వెళ్లగానే వాళ్ల బిడియం మాయమైపోయి పాడుతుంటే ఒకరు గిటార్ మీటుతుంటారు, మరొకరు కీబోర్డ్ పై వేళ్లను నాట్యం చేయిస్తుంటారు. మిగిలిన వారంతా మీ పాటను వింటూ, మ్యూజిక్ ఎంజాయ్ చేస్తూ లయబద్ధంగా చప్పట్లు కొడుతుంటారు. మీ ప్రతిభ ఏమాత్రం కొలమానం కాదు! పాల్గొనడమే జామింగ్ సెషన్స్? ప్రత్యేకత.మహిళలకు మాత్రమే!మీ మనసుకి నచ్చిన పాటల్ని నచ్చినట్లుగా అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్ ప్రత్యేకత. ఇక్కడ ఎవరూ గొప్ప సింగర్లు, జడ్జిలు కాదు. సంగీతాన్ని ప్రేమించడమే వారి ప్రధాన అర్హత. అందుకే, గృహిణులు, విద్యార్థినులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు ఈ సంగీత వేదికల వైపు అడుగులు వేస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారూ అక్కడకు చేరుకుంటున్నారు. మోడర్న్ మహిళల 'ఎమోషనల్ డీటాక్స్' సెంటర్స్‌గా మెట్రో నగరాలకు పరిమితమైన వీటి సందడి నుంచి నేడు టైర్ 2,3 పట్టణాలకూ చేరుతోంది.ఒత్తిడిని మాయం చేసే "మ్యూజిక్ థెరపీ"ఉరుకుల, పరుగుల జీవనశైలితో మహిళలకు వ్యక్తిగత సమయం దొరకడం లేదు. ఈ జీవన ప్రయాణంలో తమని తాము కోల్పోతున్నామనే చాలామంది భావన. దీన్ని పోగొట్టేందుకు జామింగ్ సెషన్స్ వంటివి మ్యూజిక్ థెరపీగా పనిచేస్తున్నాయి. చాలామందికి పాటలు పాడాలనే కోరిక ఉన్నా 'స్టేజ్ ఫియర్' పెద్ద అవరోధంగా ఉంటుంది. 'ఎవరు, ఏమనుకుంటారో' అనే బిడియం వారిని అడ్డుగోడగా మారుతుంది. కానీ, ఈ జామింగ్ కల్చర్ వాటన్నింటినీ తుడిచేస్తుంది. తప్పులు దొర్లినా, స్వరం కాస్త అటు ఇటు అయినా పాడే ప్రతి పాటకూ చప్పట్ల రూపంలో మీకు ప్రోత్సాహం దొరుకుతుంది. సరిగ్గా ఇలాంటి ప్రోత్సాహక పూరిత స్వేచ్ఛా వాతావరణం అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఈ నేపథ్యంలో ఇంటి పనులు, ఉద్యోగాల్లో ఒత్తిడి ఫీలవుతున్న మహిళలే కాదు! విద్యార్థినులూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంస్కృతిలో భాగమవ్వడానికి గృహిణులూ ఆసక్తి చూపుతున్నారు. తమలో దాగున్న సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటూనే మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు.మనిషికీ, మనిషికీ మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో ఇలాంటి జామింగ్ సెషన్స్ (సంగీత వేదికలు) సామాజిక చొరవనూ పెంచుతున్నాయి. కేవలం పాటలే కాదు కొత్త ఆలోచనలకు సైతం వేదికవుతున్నాయి. వృత్తిపరమైన సలహాలు ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు కొత్త స్నేహాలు చిగురిస్తున్నాయి. మీరూ ఈ సంగీత సాయంత్రాల్లో పాల్గొనండి, వినిపించే ప్రతి రాగంలోనూ ఒక కొత్త కథ, పలికే ప్రతి స్వరంలోనూ ఒక కొత్త స్నేహం మిమ్మల్ని

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాలనుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.

బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.

వయస్సు పెరిగే కొద్దీ వేధించే చర్మ సమస్యలు - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట.అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నారు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు.

పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకోండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు.ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పుడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట.స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు.రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీంచాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట.టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చుట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లీ



గాయం కారణంగా ఆఫ్ఘానిస్థాన్ సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ.. జూలై 14 నుంచి ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్‌తో కలిసి కోహ్లీ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే, అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే బరిలోకి దిగుతాడని బీసీసీఐ పేర్కొంది. ఈ 3 మ్యాచ్‌ల సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. గాయం కారణంగా అఫ్ఘానిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ .. ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు సిద్ధం అవుతున్నాడు. జులై 14 నుంచి జరగనున్న ఈ సిరీస్ కోసం ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది బీసీసీఐ. ఈ జట్టులో విరాట్ కోహ్లీకి సైతం చోటు దక్కింది. అయితే పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే అతడు బరిలోకి దిగుతాడని కండిషన్ పెట్టింది. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీ.. ఫిట్‌నెస్‌పై ఫోకస్ చేశాడు. గ్రౌండ్‌లోకి అడుగుపెట్టాడు.భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్‌తో కలిసి విరాట్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇందుకు సంబంధించిన ఫొటో, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇది చూసిన అభిమానులు.. కింగ్ వచ్చేస్తున్నాడు అని కామెంట్లు చేస్తున్నారు. కోహ్లీ రీఎంట్రీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొంటున్నారు. టెస్ట్, టీ20లకు గుడ్‌బై చెప్పిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం కేవలం 50 ఓవర్ల క్రికెట్ ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో కచ్చితంగా ఆడాలని పట్టుదలతో ముందుకెళుతున్నాడు. దీంతో అతడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది. రోహిత్ శర్మ సైతం వన్డే ప్రపంచకప్‌లో ఆడాలంటే.. ఇంగ్లాండ్ గడ్డపై సత్తాచాటడం ముఖ్యం. ఇక ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు చోటు దక్కలేదు. కానీ కాస్త విరామం తర్వాత జస్‌ప్రీత్ బుమ్రా.. తిరిగి జట్టులోకి వచ్చాడు.

# సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ పర్యటనకు భారత్..



ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రద్దయిన భారత్ బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సిరీస్‌లను తిరిగి నిర్వహిస్తామని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) ప్రకటించింది. బీసీసీఐతో విభేదాలు తలెత్తినప్పటికీ సెప్టెంబర్‌లో మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లకు ఆతిథ్యం ఇస్తామని ధీమా వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులను నిరసిస్తూ ఆ దేశ ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి తొలగించాలని భారత్‌లో పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. ఈ నిరసనలకు తలొగ్గిన బీసీసీఐ.. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించాలని ఆ ఫ్రాంచైజీని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని తప్పుబట్టిన బంగ్లాదేశ్ ప్రభుత్వం.. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వింది.ఇదే సందు అని భావించిన పాకిస్థాన్.. బంగ్లాదేశ్‌ను రెచ్చగొట్టింది. దాంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య క్రికెట్ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భద్రతా కారణాలను చూపుతూ.. భారత్ వేదికగా జరిగిన ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని కూడా బీసీబీ బహిష్కరించింది. దాంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ బరిలోకి దిగింది. అయితే బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడంతో మళ్లీ ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది వాయిదా పడిన ద్వైపాక్షిక సిరీస్‌లను ఈ ఏడాది సెప్టెంబర్‌లో నిర్వహించేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రయత్నాలు చేస్తుంది. ఈ విషయంపై బీసీబీ మీడియా కమిటీ ఛైర్మన్ ఆసిఫ్ రబ్బానీ మాట్లాడుతూ.. 'మేం ప్లాన్ ప్రకారం భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లను నిర్వహిస్తాం. భారత్‌తో సహా ఇతర ద్వైపాక్షిక సిరీస్‌ల మీడియా హక్కుల అమ్మకం కోసం మేం టెండర్ జారీ చేశాం. ఈ వేలంలో మంచి స్పందన వస్తుందని మేం ఆశిస్తున్నాం. భారత్‌తో సిరీస్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలుసు. ద్వైపాక్షిక సిరీస్‌ల విషయంలో బీసీసీఐ నుంచి సాను కూలమైన సంకేతాలు ఉన్నాయి.'అని తెలిపారు. బీసీబీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఆగస్ట్ 28న భారత జట్టు బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. మూడు వన్డేల సిరీస్ సెప్టెంబర్ 1,3,6 తేదీల్లో జరగను ండ గా.. సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో మూడు టీ20ల సిరీస్ జరగాల్సి ఉంది.

వాస్తవానికి ఈ సిరీస్‌ల ను 2025 ఆగస్ట్ సెప్టెంబర్‌లో నిర్వహించాలని నిర్ణ యిం చారు. అయితే ఇరు జట్ల బోర్డుల అంగీకా రంతో.. ఈ సిరీస్‌ను 2026 సెప్టెంబర్‌కు వాయిదా వేశారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు, ఇరు జట్ల షెడ్యూళ్లను దృష్టిలో ఉంచుకొనిఈ నిర్ణయం తీసుకు న్నట్లు రెండు బోర్డులు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి.

# ఇషాన్ కిషన్ సరికొత్త హిస్టరీ క్రియేట్



ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన లేటెస్ట్ ప్లేయర్ ర్యాంకింగ్స్ లో ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. తన టీమ్‌మేట్ అభిషేక్ శర్మను వెనక్కి నెట్టి వరల్డ్ నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా టాప్ ప్లేస్ లో సెటిల్ అయ్యాడు. దాదాపు ఏడాది కాలంగా నంబర్ వన్ సీటులో కొనసాగుతున్న అభిషేక్ శర్మకు కిషన్ చెక్ పెట్టాడు. ఐర్లాండ్‌తో బెల్ఫాస్ట్‌లో జరిగిన సిరీస్ లో ఇండియా 0–2 తో ఓడిపోయినప్పటికీ, అంతకుముందు టీ20 వరల్డ్ కప్ లో కిషన్ చూపించిన మెరుపు పర్ఫార్మెన్స్ అతనికి ఈ కెరీర్ బెస్ట్ రేటింగ్‌ను తెచ్చిపెట్టింది. వరల్డ్ కప్ లో కిషన్ ఏకంగా 200 కి పైగా మైండ్ బ్లోయింగ్ స్ట్రైక్ రేట్‌తో 317 రన్స్ స్కోర్ చేశాడు. ఇందులో కొలంబోలో పాకిస్తాన్‌పై ఆడిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ కూడా ఉంది. ప్రెజెంట్ అభిషేక్ శర్మ కంటే కిషన్ కేవలం ఏడు రేటింగ్ పాయింట్ల లీడ్ లో ఉన్నాడు. ఇండియా తరఫున విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ ల తర్వాత టీ20 ర్యాంకింగ్స్ లో నంబర్ వన్ ప్లేస్ సాధించిన ఫోర్త్ ఇండియన్ మెన్స్ బ్యాటర్‌గా కిషన్ ఒక ఎలైట్ క్లబ్ లో జాయిన్ అయ్యాడు. ఇండియాపై సిరీస్ విక్టరీ కొట్టిన ఐర్లాండ్ ప్లేయర్లకు కూడా ఈ ర్యాంకింగ్స్ లో మంచి లాభం చేకూరింది. ఐరిష్ కెప్టెన్ లార్కాన్ టక్కర్ నాలుగు ప్లేసెస్ జంప్ చేసి 77వ స్థానానికి చేరగా, ఓపెనర్ రాస్ అడైర్ ఆరు స్థానాలు ఎగబాకి 84వ ర్యాంక్ అందుకున్నాడు. బౌలింగ్ విభాగంలో ఇండియా సిరీస్ లో 4 వికెట్లు తీసిన ఐర్లాండ్ సీమర్ మాథ్యూ హంఫ్రీస్ కెరీర్ బెస్ట్ రేటింగ్ తో 25వ స్థానానికి చేరుకున్నాడు. టీ20 ఆల్‌రౌండర్ల లిస్టులో ఇండియా ప్లేయర్ శివం దూబే మూడు స్థానాలు ఇంప్రూవ్ చేసుకుని సెవెంత్ ప్లేస్ లో నిలవగా, ఐర్లాండ్ ప్లేయర్లు గారెత్ డెలానీ 24వ ర్యాంక్ కు, హ్యారీ టెక్టర్ 38వ ర్యాంక్ కు దూసుకొచ్చారు. టీ20లే కాకుండా ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ లోనూ ఒక మేజర్ చేంజ్ జరిగింది. ఆస్ట్రేలియా పవర్‌ఫుల్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తన కెరీర్ లోనే ఫస్ట్ టైమ్ వరల్డ్ నంబర్ వన్ టెస్ట్ బ్యాటర్‌గా హిస్టారికల్ రికార్డ్ క్రియేట్ చేశాడు. నాటింగ్‌హామ్‌లో న్యూజిలాండ్ తో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ బ్యాటర్లు హ్యారీ బ్రూక్, జో రూట్ దారుణంగా ఫెయిల్ అవ్వడం వల్ల ట్రావిస్ హెడ్‌కు ఈ లక్కీ ఛాన్స్ దక్కింది. అంతకుముందు టాప్ లో ఉన్న హ్యారీ బ్రూక్ సెకండ్ ప్లేస్ కు పడిపోగా, జో రూట్ రెండు స్థానాలు కోల్పోయి థర్డ్ ర్యాంక్ లో సెటిల్ అయ్యాడు. ట్రెంట్ బ్రిడ్జ్ టెస్ట్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ పై న్యూజిలాండ్ సాధించిన బిగ్ విక్టరీ వల్ల కివీస్ బ్యాటర్ రచిన్ రవీంద్ర సెవెంత్ ప్లేస్ కు, డారిల్ మిచెల్ 11వ స్థానానికి, డెవాన్ కాన్వే ఏకంగా 14 స్థానాలు ఎగబాకి 15వ ర్యాంక్ కు దూసుకెళ్లారు. టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ లో ఇండియా ఏస్ పేస్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ తన కింగ్ సైజ్ పొజిషన్ ను దక్కించుకున్నాడు. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ సెండ్ ప్లేస్ కు పడిపోవడంతో బుమ్రా ఒంటరిగా నంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. కాగా మ్యాచ్ మధ్యలోనే ఇంటర్నేషనల్ క్రికెట్ కు రిటైర్మెంట్ అనౌన్స్ చేసిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ రెండు స్థానాలు ఇంప్రూవ్ చేసుకుని టెస్ట్ ఆల్‌రౌండర్లలో థర్డ్ ప్లేస్ తో తన కెరీర్ ను ఎండ్ చేశాడు. మరోవైపు యాంటిగ్వాలో శ్రీలంకపై వెస్టిండీస్ సాధించిన సంచలన విజయం వల్ల వారి స్పీడ్‌స్టర్స్ షమర్ జోసెఫ్ 14వ స్థానానికి, కెమర్ రోచ్ 17వ స్థానానికి చేరారు.

# భారత్, ఇంగ్లాండ్ తొలి టీ20 మ్యాచ్ వర్షార్పణం

**- 189 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్**



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. అభిషేక్ శర్మ (59), శ్రేయస్ అయ్యర్ (68) హాఫ్ సెంచరీలతో 189 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే భారత్ ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం తీవ్రం కావడంతో ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు వీలుపడలేదు. అంపైర్లు డీఎల్ఎస్ పద్ధతిలో ఓవర్లను కుదించినా వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు.ఐర్లాండ్‌తో సిరీస్‌లో తేలిపోయిన భారత బ్యాటర్లు.. వేదిక మారగానే సత్తాచాటారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ 24 బంతుల్లో 59 రన్స్ బ్యాట్ ఝుళిపించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 68 రన్స్) సైతం ఫర్వాలేదనిపించాడు. చివర్లో శివమ్ దూబె (21 బంతుల్లో 42 రన్స్) మంచి ఫినిషింగ్ ఇచ్చాడు. దీంతో 7 వికెట్ల నష్టానికి టీమిండియా 189 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్ 3 వికెట్లు తీశాడు. ఆదిల్ రషీద్, సామ్ కర్రన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. నిజానికి ఈ మ్యాచ్ ప్రారంభం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. కానీ ఆటకు అంతరాయం కలిగేంత కాదు. ఆ చిరు జల్లుల మధ్య భారత బ్యాటింగ్ కొనసాగించారు. కానీ ఇన్నింగ్స్ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వర్షం ఎక్కువ కావడంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితమయ్యారు. వర్షం తగ్గితే మ్యాచ్ నిర్వహించేందుకు అంపైర్లు ప్రయత్నించారు. అందుకోసం ఇంగ్లాండ్ లక్ష్యాన్ని సవరించారు. కానీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాలేదు. మరోవైపు చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా భారత్ ఆడిన మూడు మ్యాచులు ఫలితం రాకుండానే ముగియడం గమనార్హం. 2002, 2011లో ఇంగ్లాండ్‌తో జరగాల్సిన వన్డే మ్యాచులలో ఫలితం రాలేదు. వర్షం కారణంగా ఆ మ్యాచులు రద్దు చేశారు. తాజా సిరీస్‌లో తొలి టీ20 మ్యాచ్ కూడా వర్షార్పణ అయింది. ఈ సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ జులై 4న జరగనుంది.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 6 పరుగులకే శాంసన్, ఇషాన్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఓపెనర్ అభిషేక్ శర్మ (24 బంతుల్లో 59) మెరుపు హాఫ్ సెంచరీతో ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడగా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (68) బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖర్లో శివమ్ దూబె (42లి) రాణించడంతో భారత్ భారీ స్కోరును నమోదు చేసింది.ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టీ20 మ్యాచులో భారత జట్టు భారీ స్కోరు చేసింది. చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచులో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ బ్యాటర్లు రాణించారు. ఓపెనర్ అభిషేక్ శర్మ .. ఇంగ్లాండ్ బౌలర్లను షేక్ చేశాడు. శ్రేయస్ అయ్యర్ కూడా హాఫ్ సెంచరీ చేయడంతో భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 189 పరుగులు స్కోరు చేసింది. సంజూ శాంసన్.. వరుసగా మూడో మ్యాచులో విఫలమయ్యాడు. ఏడు బంతుల్లో ఒక పరుగు మాత్రమే చేసి పెవిలియన్ చేరిపోయాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్.. రనౌట్ అయ్యాడు. 2 బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయకుండానే నిష్క్రమించాడు. దీంతో భారత్.. 6 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ ఈ సమయంలో అభిషేక్ శర్మ అదరగొట్టాడు. తనదైన శైలిలో బ్యాట్ ఝుళిపించాడు. 20 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మ.. మొత్తంగా 24 బంతుల్లో 59 రన్స్ చేసి ఔట్ అయ్యాడు. ఇందులో 4 సిక్సులు, ఆరు ఫోర్లు ఉన్నాయి. ఇక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 47 బంతుల్లో 68 పరుగులు చేశాడు. చివర్లో శివమ్ దూబె ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. 21 బంతుల్లో 42 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమిండియా 7 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది.



# సెనెగల్‌పై బెల్జియం సంచలన విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ మ్యాచ్‌లో బెల్జియం అద్భుత విజయం సాధించింది. సెనెగల్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఒకానొక దశలో 0–2తో వెనుకబడిన బెల్జియం, అనూహ్యంగా పుంజుకుని 3–2 తేడాతో గెలిచి అందరినీ ఆశ్చర్యపర్చింది. మ్యాచ్ ముగియడానికి కొన్ని క్షణాల ముందు యూరి టైల్‌మన్స్ పెనాల్టీని గోల్‌గా మలిచి బెల్జియంకు అపురూప విజయాన్ని అందించాడు. ఈ గెలుపుతో బెల్జియం ప్రి–క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. సెనెగల్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ హిస్టరీలో బెల్జియం, సెనెగల్ జట్లు తలపడటం ఇదే మొదటిసారి. మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికే బెల్జియం తరఫున లియాండ్రో ట్రోసార్డ్ గోల్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఆ తర్వాత పూర్తి ఆధిపత్యం సెనెగల్‌దే అయ్యింది. 'లయన్స్ ఆఫ్ టెరంగో'గా పిలవబడే సెనెగల్ ఆటగాళ్లు మైదానంలో చిరుతల్లా కదిలారు. దిగ్గజ ఆటగాడు సాడియో మానే పెనాల్టీ బాక్స్ వైపు ఒక అద్భుతమైన క్రాస్ పాస్ అందించాడు. దీనిని అందుకున్న ఇస్మాయిలా గోల్ చేయడానికి ప్రయత్నించగా, బంతి పోస్ట్‌కి తగిలి రీబౌండ్ అయింది. అయితే, అక్కడే అప్రమత్తంగా ఉన్న సెనెగల్ యువ మిడ్‌ఫీల్డర్ హబీబ్ దియారా ఆ రీబౌండ్ బంతిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా గోల్ పోస్ట్‌లోకి నెట్టాడు. దీంతో మ్యాచ్ మొదటి అర్ధభాగంలో సెనెగల్ 1–0 ఆధిక్యాన్ని సంపాదించింది. సెకండాఫ్ ప్రారంభమైన వెంటనే బెల్జియం కోలుకుంటుందని భావించిన అభిమానులకు సెనెగల్ మళ్లీ షాక్ ఇచ్చింది. సెకండాఫ్ మొదలైన కేవలం ఆరు నిమిషాలకే లాంగ్ బాల్‌ను ఇస్మాయిలా అద్భుతంగా అందుకున్నాడు.

# హార్దిక్ పాండ్యాతో సీఎస్కే ట్రేడ్ డీల్ జరగలేదు

**• సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడి**



ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరుతున్నాడనే ప్రచారానికి సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథన్ బ్రేక్ వేశారు. హార్దిక్ ట్రేడింగ్‌పై తమ ఫ్రాంచైజీలో ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ ముగిసిన తర్వాతే.. ఐపీఎల్ 2026 ప్రదర్శనపై రివ్యూ నిర్వహించి, ఐపీఎల్ 2027 ట్రేడ్‌లపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. దీంతో హార్దిక్ ట్రేడ్‌పై ఊహాగానాలకు చెక్ పడ్డట్లయింది. ఐపీఎల్ 2026 ముగిసినప్పటి నుంచి సోషల్ మీడియాలో హార్దిక్ పాండ్యా చర్చనీయాంశంగా మారిపోయాడు. మూడేళ్ల క్రితం ముంబై ఇండియన్స్‌లోకి కెప్టెన్‌గా రీఎంట్రీ ఇచ్చిన అతడు.. ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయాడు. ఈ మూడు సీజన్లలో ముంబై రెండు సార్లు లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. దానికి తోడు జట్టులో అతడు ఒంటరి అయ్యాడని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్యా వచ్చే ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబైని వీడతాడని జోరుగా వార్తలు వస్తున్నాయి.ఇటీవల ఈ వార్తలు మరింత పెరిగాయి. ట్రేడ్ విండోలో అతడిని దక్కించుకునేందుకు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయని సమాచారం. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్ సైతం అతడి కోసం ప్రయత్నిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈవో కాశీ విశ్వనాథన్ స్పందించారు. హార్దిక్ పాండ్యాను ట్రేడ్ ద్వారా జట్టులోకి తీసుకురావడంపై ఇప్పటివరకు చర్చలు జరగలేదని స్పష్టం చేశారు."హార్దిక్ పాండ్యా ట్రేడ్ విషయంపై ఇప్పటివరకు మా ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్‌లో ఎలాంటి చర్చ జరగలేదు. ఐపీఎల్ 2026పై రివ్యూ మీటింగ్ జరిగిన తర్వాతే.. ట్రేడ్‌లపై నిర్ణయాలు తీసుకుంటాం. మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) ముగిసిన తర్వాత ఐపీఎల్ 2026పై రివ్యూ ఉంటుంది" అని కాశీ విశ్వనాథన్ వెల్లడించారు. దీంతో చెన్నై సూపర్ కింగ్స్‌లో హార్దిక్ పాండ్యా వెళ్లడం దాదాపుగా ఖరారైందని వార్తలకు చెక్ పడినట్లయింది. ఇక మేజర్ లీగ్ క్రికెట్ ప్రస్తుతం అమెరికాలో జరుగుతోంది. జులై 18 వరకు ఈ లీగ్ జరగనుంది. ఇందులో సీఎస్‌కే అనుబంధ జట్టైన టెక్సాస్ సూపర్ కింగ్స్ కూడా పాల్గొంటోంది. అందుకే ఎంఎల్‌సీ ముగిసిన తర్వాతే ఐపీఎల్ 2027 సీజన్‌పై పూర్తి సమీక్ష నిర్వహించి, ట్రేడ్‌లపై నిర్ణయం తీసుకోనున్నట్లు సీఎస్‌కే యాజమాన్యం స్పష్టం చేసింది. మరోవైపు హార్దిక్ పాండ్యా కోసం ఏడు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నట్లు సమాచారం. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ మినహా.. మిగతా ఫ్రాంఛైజీలు అతడిని దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయట!

# ధృవ్ విక్రమ్‌తో మైత్రీ మూవీస్ చిత్రం ప్రారంభం

ఇటీవల బైసన్‌తో మెప్పించిన కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కుమారుడు, యువ సంచలనం ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఒక సరికొత్త చిత్రాన్ని ప్రకటించింది. ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లో నాలుగో సినిమాగా వర్కింగ్ టైటిల్స్‌తో రూపొందుతున్న ఈ భారీ చిత్రం చెన్నైలో చిత్ర యూనిట్ సభ్యులు, పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లోనే ఇప్పటివరకు రాని ఒక డిఫరెంట్ జోనర్‌లో, అవుట్ అండ్ అవుట్ పక్కా కమర్షియల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని మలిచేందుకు మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు డైరెక్టర్ కరణ్ ఎ. కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, ఆయనతో పాటు రైటర్ శబీ సంయుక్తంగా ఈ చిత్రానికి స్క్రిప్ట్‌ను మరియు డైలాగ్స్‌ను అందిస్తున్నారు. కేవలం కథానాయకుడి పాత్రే కాకుండా సినిమాలో మిగిలిన పాత్రలు కూడా చాలా బలంగా ఉంటాయని, ఈ నేపథ్యంలోనే చిత్రంలో కీలక పాత్రల కోసం ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ మరియు యాక్టర్ సాయి దీనలను ఎంపిక చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది. విక్కీ సినిమాటోగ్రాఫర్‌గా విజువల్స్ అందిస్తుండగా, చియాన్ ఎడిటర్‌గా, జి.ఎమ్. శేఖర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇందులో




హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ డిజైన్ చేయడం కోసం ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్ వి.ఎమ్. మోర్‌ను రంగంలోకి దించారు. ఈ పూజా కార్యక్రమాలతోనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు కూడా శరవేగంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో ఈ సినిమాకు సంబంధించిన పూర్తి తారాగణం, హీరోయిన్ మరియు టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా వెల్లడిస్తారని సమాచారం.

# దసరాకు విశ్వంభర

## సన్నాహాలు చేస్తోన్న చిత్రబృందం




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'విశ్వంభర' విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బ్జడెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహలు చేస్తుంది. చిరంజీవి ఎపిక్ ఫాంటసీ 'విశ్వంభర' దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ 'బింబిసార' చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. 'అంజి', 'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# 10న వస్తున్న లఖిల్ లెనిన్

## గ్యాప్ తరవాత విజయం కోసం ఎదురుచూపు



'లెనిన్'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అఖిల్. మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాను మూడేళ్ల విరామం తీసుకోవడానికి గల కారణాన్ని అఖిల్ వివరించారు. ఏజెంట్' సినిమా విడుదలైన మూడు నెలలకు నేను ప్రమాదవశాత్తు బాత్రూంలో పడ్డాను. గాజు ముక్కలు నా చేతికి బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్రచికిత్సలు జరిగాయి. 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి 16 నెలలు పట్టింది. మూడేళ్లు విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను అని అఖిల్ చెప్పారు. లెనిన్ చిత్రం గురించి మాట్లాడుతూ.. కథ వినగానే కొత్త అనుభూతి కలిగిందన్నారు. పాత్రల్లోని విభిన్న కోణాలు ఆశ్చర్యపరిచాయని తెలిపారు. ఇలాంటి కథే కాదు.. ఈ అంశంమీద ఒక్క సినిమా కూడా రాలేదని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి సినిమాతోనే కమ్‌బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

# జైలర్-2 షూటింగ్ పూర్తి

## ప్రత్యేక పాత్రలో హృత్రిక రోషన్




మాఫియా, ప్రతీకార నేపథ్యం, కుటుంబ అంశాల మేళవింపుగా రూపొంది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'జైలర్'. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. తాజాగా 'జైలర్ 2' షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. నిజానికి ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పూర్తయింది. కానీ, నెల్సన్ ఈ కథలో మరికొన్ని కొత్త సన్నివేశాలు యాడ్ చేసి 25 రోజుల పాటు మళ్లీ షూటింగ్ నిర్వహించారు. తాజాగా అవి కూడా పూర్తయినట్లు చిత్రబృందం పేర్కొంది.ఈ చిత్రంలో హృతిక్ రోషన్ అతిథి పాత్రలో నటిస్తున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆయన చెన్నై రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఈ 25 రోజుల షెడ్యూల్‌లో ఆయనకు సంబంధించిన సన్నివేశాలనే చిత్రీకరించారని సమాచారం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుందని గతంలో శివరాజ్ కుమార్ తెలిపారు.

--------

# ఫ్రాన్స్‌లో రాజమౌళికి అరుదైన గౌరవం...

## 'వాల్ ఆఫ్ ఫిల్మ్‌మేకర్స్'పై జక్కన్న పేరు



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. చలనచిత్ర రంగానికి పురిటిగడ్డగా భావించే ఫ్రాన్స్‌లోని లయోన్‌లో ఉన్న ప్రతిష్ఠాత్మక 'ఇన్‌స్టిట్యూట్ లుమియర్' ఆయన్ను ఘనంగా సత్కరించింది. అక్కడి ప్రఖ్యాత 'వాల్ ఆఫ్ ఫిల్మ్‌మేకర్స్' పై రాజమౌళి పేరుతో శాశ్వత స్మారక ఫలకాన్ని ప్రతిష్టించింది. ఈ అరుదైన గౌరవం ద్వారా మార్టిన్ స్కోర్సెస్సీ, క్లింట్ ఈస్ట్‌వుడ్, క్వెంటిన్ టరంటినో, ఫ్రాన్సిస్ ఫోర్డ్ కపోలా వంటి ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజ దర్శకుల సరసన రాజమౌళి నిలిచారు.

జూలై 1, 2 తేదీల్లో జరిగిన ఈ వేడుక అనంతరం రాజమౌళి తన అనుభూతులను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "లుమియర్ మ్యూజియంను సందర్శించాను. నా సినిమాలు 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' ప్రదర్శితమవుతున్న స్క్రీనింగ్ రూమ్‌కు వెళ్ళిన సమయంలో ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ థియరీ ఫ్రెమాక్స్ నన్ను అక్కడి ప్రేక్షకులకు పరిచయం చేసి, ఒక సర్ ప్రైజ్ ఉందని చెప్పారు. నన్ను సినిమా పుట్టిన వీధిలోకి తీసుకెళ్లగా, అక్కడ ప్రపంచ ప్రఖ్యాత దర్శకుల పేర్లతో కూడిన ఫలకాలు కనిపించాయి. ఎరుపు రంగు వస్త్రంతో కప్పి ఉన్న ఒక ఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. దానిపై నా పేరు చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యాను. ఈ అరుదైన గౌరవానికి వినమ్రంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని రాజమౌళి వివరించారు.ఇటీవలే పారిస్‌లోని 'సినీమాథెక్ ఫ్రాన్సైస్' థియేటర్‌లో రాజమౌళి పేరుతో ఒక శాశ్వత సీటును కేటాయించిన సంగతి తెలిసిందే. తాజా గౌరవంతో ఆయన అంతర్జాతీయ ఖ్యాతి మరో మెట్టు ఎక్కింది. జూన్ చివరి వారం నుంచి జూలై మధ్య వరకు ఇన్‌స్టిట్యూట్ లుమియర్ రాజమౌళి చిత్రాలైన 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలతో ప్రత్యేక 'రెట్రోస్పెక్టివ్'ను నిర్వహిస్తోంది.

# ఇది కదా ఫ్యాన్స్ కోరుకునేది..!



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలన, రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నాడో తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ, ఢిల్లీలో మీటింగ్స్, పార్టీ కార్యక్రమాలు, మీటింగ్‌లు, అధికారులతో పర్యవేక్షణ ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన ఫుల్ బిజీగా ఉంటాడు. చేతికి గాయం అయినప్పటికీ ఆపరేషన్ వాయిదా వేసుకుని మరీ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. అంతగా బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ మళ్లీ కెమెరా ముందుకు వస్తాడని, ఆయన సినిమాల్లో నటిస్తాడని చాలా మంది అనుకోవడం లేదు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన నుంచి వచ్చిన సినిమాలన్నీ కూడా అంతకు ముందు కమిట్ అయిన సినిమాలే అనే విషయం తెల్సిందే. అయితే ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి బిజీగా ఉన్న క్రమంలోనూ పవన్ ఒక మూవీని కమిట్ అయ్యాడని, అది 'ఓజీ 2' అంటూ ఈ మధ్య కాలంలో తెగ ప్రచారం జరుగుతోంది. ఇటీవల దర్శకుడు సుజీత్ స్వయంగా పవన్ కళ్యాణ్ ను కలిసి ఓజీ 2 గురించి చర్చించడం జరిగింది. పవన్‌కి మాత్రమే కాకుండా ఆయన ఫ్యాన్స్‌కి ఎంతగానో నచ్చిన మూవీ ఓజీ. అందుకే ఆ సినిమాకు కొనసాగింపుగా ఫ్రాంచైజీలో మూవీ చేయాలని పవన్, సుజీత్ నిర్ణయించారు. ఆ సినిమా నిర్మాణంలో పవన్ సైతం నిర్మాణ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. ఓజీ ఫ్రాంచైజీ మూవీలో ఓజీ నిర్మాత ఉండక పోవచ్చు అనే ప్రచారం జరుగుతోంది. ఆ విషయం పక్కన పెడితే ఓజీ 2 గురించిన చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఫోటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగానే పవన్ కళ్యాణ్ ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ఇక మూవీ స్టిల్స్ అయితే సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో రెస్పాన్స్ ఉంటుంది. తాజాగా ఈ ఫోటో సోషల్ మీడియాలో కనిపించిన వెంటనే వైరల్ అయ్యింది.అభిమానులు, అన్ని వర్గాల వారు సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ కు చెందిన ఈ కొత్త స్టిల్‌ను తెగ షేర్ చేశారు. నిమిషాల వ్యవధిలోనే వైరల్ అయ్యింది. ఓజీ 2 హ్యాష్ ట్యాగ్‌తో చాలా మంది ఈ ఫోటోను షేర్ చేయడంతో మళ్లీ ఓజీ సినిమా గురించిన చర్చ మొదలైంది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఏం కోరుకుంటారో దర్శకుడు సుజీత్ అది ఇస్తాడని మరోసారి ఈ ఫోటోతో నిరూపితం అయ్యింది. చాలా సింపుల్ స్టిల్‌లో పవన్ కళ్యాణ్ చూపు తిప్పలేనంతగా ఆకట్టుకుంటున్నాడని అభిమానులు అంటున్నారు. బ్లాక్ హుడీలో గడ్డంలో పవన్ కళ్యాణ్ స్టైలిష్ అవతారంలో కనిపిస్తున్నాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ను ఇదే లుక్‌లో దర్శకుడు సుజీత్ ఓజీ 2 లో చూపించే అవకాశం కనిపిస్తుంది. ఇదే లుక్‌తో ఓజీ 2 వస్తే కచ్చితంగా ఫ్యాన్స్ కి మరో పెద్ద పండుగ అనడంలో ఎలాంటి సందేహం లేదు అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com